


16

ధారూరు మండల పరిధి లోని కోట్‌పల్లి ప్రాజెక్ట్ వద్ద ఆదివారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెరపడవ (ఎయిర్‌బోటు) ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. కాయకింగ్ బోటింగ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోటింగ్‌లో భాగంగా తెరపడవను ఎంపీ ప్రాజెక్ట్ లోకి లాంఛనంగా వదిలారు. అనంతరం దానిలో కూర్చోని విహరించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్

సోమవారం 28 ఆగస్టు 2017 | 16

కోరలు చాస్తున్న కల్తీ

- కల్తీ కాలం.. తింటే ఘోరం..
- బయట ఆహార పదార్థాలంటేనే జంకే పరిస్థితి..
- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు
- అధికారుల కొరత.. తూతూ మంత్రంగా దాడులు

ఏది నకిలీ.. ఏది అసలు. ఏది తింటే అనారోగ్యం. ఏ ఆహారం వదిలేస్తే ఆరోగ్యకరం. ఏం చేయాలి..?ఎలా తినాలి.? అన్నం మెతుకు నుంచి.. ఐస్‌క్రీమ్ వరకూ సర్వం కల్తీమయంగా మారింది. జిల్లాలో పెరుగుతున్న అవసరాలతో కల్తీ దందా కోరలు చాస్తోంది. కోట్లు కూడబెట్టేందుకు కొందరు వ్యాపారులు ఆహారపదార్థాలనూ కలుషితం చేస్తున్నారు.అచ్చం అసలు పోలిన విధంగా నకిలీ తయారు చేసి జనం మీదకు వదులుతున్నారు. ఆఖరుకు చిన్నారుల ఆహారాన్ని సైతం కల్తీ చేస్తూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.



2లో

నిమజ్జనానికి నీటి గండం

2 లో

- బొజ్జ గణపయ్య...మునిగేదెలా!
- వరుణుడి కోసం ఎదురుచూపు
- రేపు కాగ్నానదిలో నిమజ్జనం...
- కోట్‌పల్లి ప్రాజెక్టు నీరే శరణ్యం



నీరు లేక వెలవెలబోతున్న కోట్ కాగ్నా నది



సీఎం కేసీఆర్‌వి ఉత్తరప్రగల్భాలు

2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి

ఉమ్మడి జిల్లా సమన్వయ సమితీల ఏర్పాటు

ఇన్‌చార్జిగా మంత్రి మహేందర్‌రెడ్డి

16

ఇవేం.. రహదారులు

- జిల్లా కేంద్రంలో రోడ్లు ఇలాగేనా..
- ఏ రోడ్డు చూసిన అధ్వానం..
- రోడ్లు బాగుచేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ దివ్యదేవరాజన్



వికారాబాద్ రోడ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ దివ్య

2 లో

ఇవేం.. రహదారులు

వికారాబాద్ అర్బన్ : ఇవేం రోడ్లు... ఈ రోడ్లపై ప్రయాణం ఎలా చేస్తున్నారు. వర్ష కాలంలో ప్రజలు ఈ రోడ్లపై ఎలా వెళుతారని జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ అధికారులను ప్రశ్నించారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని శైలజా థియేటర్ రోడ్డు, బస్టాండ్ రోడ్డు, ఫైర్ స్టేషన్ రోడ్లను ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో రోడ్లు ఈ విధంగానే ఉంటాయా ఇలా అయితే చాలా కష్టం అంటూ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. వెంటనే వికారాబాద్ ప్రధాన రోడ్లతో పాటు, అంతర్గతరోడ్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.దీంతో వారు పట్టణంలో జరిగిన శాటిలైట్ పనుల వల్ల రోడ్లు ఇలా పాడయ్యాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అక్కడి నుంచి కలెక్టర్ సాకేత్‌నగర్, కామల్‌నగర్‌లోని పార్కులను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ విశ్వనాథం, మున్సిపల్ ఛైర్మన్ సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ సురేష్, మున్సిపల్ డీఈ సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

పంచాయతీలకు విద్యుత్ బిల్లుల షాక్



మోమిన్‌పేట : గ్రామ పంచాయతీలకు విద్యుత్ బిల్లుల షాక్ తగిలింది. ఒక్కో గ్రామ పంచాయతీకి లక్షల రూపాయలలో విద్యుత్ బిల్లులు రావడం వల్ల గ్రామాల సర్పంచులు ఆందోళనకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామ పంచాయతీలకు లక్షల రూపాయలలో దశల వారీగా బిల్లులు పంపించడంపై ప్రజాప్రతినిధులు తప్పుబడుతున్నారు. గతంలో పీసీ చార్జీల కింద వేల రూపాయలలో ఒక్కొక్క గ్రామ పంచాయతీకి విద్యుత్ బిల్లులు చెల్లించిన అవి ఎక్కడ ఖర్చు చేశారో, ఎక్కడ లెక్క చూపారో అంతు చిక్కడం లేదని సర్పంచులు వాపోతున్నారు. ప్రతి ఏడాది దశల వారిగా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిందేనని విద్యుత్ అధికారులు బిల్లులను లక్షల రూపాయలు పంపిస్తే ఎలా చెల్లించాలి, ఎక్కడి నుంచి తీసుకురావాలని సర్పంచులు పేర్కొంటున్నారు. విద్యుత్ బిల్లులను గ్రామ పంచాయతీలకు పంపించి తమ బాధ్యత అయిపోయిందని బిల్లులు మాత్రం చెల్లించాల్సిందేనేని అధికారులు సూచించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. మోమిన్‌పేట మండలం ఎన్కెపల్లి గ్రామ పంచాయతీకి మూడు విద్యుత్ మీటర్లు ఉన్నాయి. మొదటి మీటరుకు రూ.7.41లక్షలకు పైగా, రెండవ మీటరుకు రూ.8.27లక్షలకు పైగా, మూడవ మీటరుకు రూ.6.21లక్షలకు పైగా మొత్తం రూ.22.50లక్షలకు పైగా విద్యుత్ బిల్లులు ఒకేసారి పంపించడంతో ఆ గ్రామ సర్పంచ్ బిచ్చమ్మ అమ్మో ఇన్ని రూపాయల విద్యుత్ బిల్లులు వచ్చాయని వాపోయారు. 2006 అక్టోబర్ 30 నుంచి 2017 నాటికి ఈ బిల్లులు అధికారులు పంపించినట్లు తెలుస్తుంది. సర్పంచులకు ఒక్కో పంచాయతీకి లక్షల రూపాయలలో విద్యుత్ బిల్లులు వస్తే ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదని సర్పంచులు ఎత్తిచూపుతున్నారు. ఏది ఏమైన విద్యుత్ బిల్లులపై ప్రభుత్వాధికారులు స్పష్టత ఇచ్చి పంచాయతీలపైన భారం తప్పించాలని పలువురు సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు.

ఆత్మరక్షణ కోసమే కరాటే: ఎంపీ


బహుమతులు అందజేస్తున్న ఎంపీ

వికారాబాద్ అర్బన్ : కరాటే అనేది ఆత్మరక్షణ కోసమేనని కొట్లాడడం కోసం కాదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో ఆరవ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. కరాటేను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని దాన్ని కేవలం ఆత్మరక్షణ కోసం మాత్రమే వాడలని సూచించారు. అదే విధంగా కరాటే ఒక నిత్య వ్యాయామం లాంటిదని కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో చురుకుధనం పెరుగుతుందన్నారు. అనంతరం గెలుపొందిన వారికి ఎంపీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంచంద్రారెడ్డి, టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లాఉపాధ్యక్షులు నందు, కరాటే కోచ్‌లు పాల్గొన్నారు.

కోరలు.. చాస్తున్న కల్తీ

- బయటి ఆహార పదార్థాలంటేనే జంకే పరిస్థితి
- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు
- అధికారుల లేమితో తూతూ మంత్రంగా దాడులు
- కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రయోజనం


దుకాణంలో కల్తీపై దాడులు నిర్వహిస్తున్న పోలీసులు(ఫైల్)

కొడంగల్: ఎక్కడ చూసినా కల్తీ కల్లోలం రాజ్యమేలుతుంది. డబ్బులిచ్చి మరి అనారోగ్యాన్ని కొనుక్కోవాల్సిన పరిస్థితి. మంచి నూనెతో మొదలుకొని కారంపొడి, ఉప్పు, పాలు, పప్పు, బియ్యం ఇతరాత్ర సరుకులు కల్తీమయం కావడంతో ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్నాయి. పస్తులు ఉంటేనే పర్వాలేదు... ఇంటి బయటి ఆహారా పదార్థాలను తిని రోగాలు కొన్ని తెచ్చుకోవద్దనే పరిస్థితి నెలకొంది. జిల్లా పరిధిలో తరచూ పోలీసులు నిర్వహిస్తున్న దాడుల్లో కల్తీ కారం పొడి, కల్తీ నూనె తయారీ, కల్తీ పాలు తదితర వాటిని వెలుగులోకి తీసుకువచ్చారు. పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్‌అధికారులు హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించగా కల్తీ బయటపడింది. కొన్ని ఆహారశాలల్లో అపరిశుభ్రత, కల్తీ, ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలను వినియోగించడం, రోజుల కొద్దీ ఆహార పదార్థాలను నిల్వ చేయడం ఆందోళనకు గురి చేస్తుంది. కల్తీ ఆహార పదార్థాలపై కొరడ ఝుళిపించాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా జిల్లాలో ఎక్కడ ఆహార పదార్థాల తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. జిల్లాలో పూర్తి స్థాయిలో అధికారులు లేకపోవడంతో ఇందుకు కారణంగా చెప్పవచ్చును. ఏ ఆహా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నా జిల్లా గెజిటేడ్ ఆహార తనిఖీ అధికారి నుంచి అనుమతి పత్రాన్ని పొందాలి. అలా అనుమతి పొందిన సంస్థలకే స్థానిక సంస్థలు వ్యాపార నిర్వహణ లైసెన్స్‌లను మంజూర్ చేయాల్సి ఉంటుంది. ఇవేమి పట్టించుకోకుండా జిల్లాలో ఇష్టానుసారంగా ఆహార తయారీ కేంద్రాలు పుట్టుకొస్తున్నాయి. ఆహార తనిఖీ, నియంత్రణ అధికారులు జిల్లాలో తినుబండార కేంద్రాలపై విధిగా తనిఖీలు నిర్వహించాలి. పారిశుధ్య వ్యవస్థ సక్రమంగా ఉందో...లేదో పరిశీలించాల్సి ఉంటుంది. హోటళ్లు, రెస్టారెంట్లలో విధులు నిర్వహించే వారికి అంటువ్యాధులు ఉన్నాయా అన్నది పరిశీలించాలి. వంటకు నాణ్యమైన ఆహార పదార్థాలను వాడుతున్నారో...లేదో తనిఖీ చేయాలి. బయట నుంచి కొనుగోలు చేసే ఆహార పదార్థాలకు సంబంధించిన బిల్లులను పరిశీలించాల్సి ఉంటుంది. ఇవేమి అమలు కాకపోవడం శోచనీయం.

అధికారుల పరిస్థితి ఇదీ..

జిల్లాకు ఒక గెజిటెట్ ఆహార నియంత్రణ అధికారి ఉండాలి. ఇద్దరు ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు, ఇద్దరు అటెండర్‌లు, ఒక క్లర్క్ అవసరం. పూర్తి స్థాయిలో గెటిజెట్ ఆహార నియంత్రణ అధికారి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు లేదు. ఇద్దరు అటెండర్‌లు, ఒక క్లర్క్ మాత్రమే ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదు.

ఇటివల ముఖ్యమంత్రి కేసీఆర్ కల్తీ ఆహార పదార్థాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆహార తనిఖీ అధికారులతో కలిసి పోలీసులు తినుబండరాల దుకాణాలపై దాడులు నిర్వహించారు.

మళ్లీ, మళ్లీ తప్పిదాలు...

ఇటీవల పోలీసులు, ఆహార తనిఖీ అధికారులు జరిపిన దాడుల్లో ప్రముఖ హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్‌లలో మాంసాన్ని రోజుల తరబడి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచడం వెలుగు చూసింది. ఆయా తినుబండార కేంద్రాలపై కేసులు నమోదు చేసి అంతటితో వదిలేశారు. తరచూ అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించినా మళ్లీ నిల్వ చేసిన కుళ్లిన మాంసాన్నే హోటళ్ల నిర్వహకులు వినియోగదారులకు వండి వడ్డిస్తుండటం వ్యవస్థ పరిస్థితికి అద్ధం పడుతోంది.

దాడులు నిర్వహిస్తున్నాం...



ప్రభుత్వం ఆహార పదార్థాల కల్తీని తీవ్రంగా పరిగణిస్తుంది. ఆహార పదార్థాల తయారీల్లో వినియోగిస్తున్న కల్తీ, నాసిరకపు వస్తువులపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాం. నాసిరకపు ఆహార పదార్థాలపై ఉమ్మడి జిల్లాల ఆహార నియంత్రణ అధికారి సహాకారంతో తనిఖీలు నిర్వహిస్తున్నాం.

దాస్రు, ఎస్సై, కొడంగల్

గణనాథుడికి నీటి కష్టాలు


తాండూరులో ప్రతిష్ఠించిన వినాయకుడు

తాండూరు : విఘ్నేశ్వరుడికి నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. ఇదేమిటనుకుంటున్నారా...ఈ ఏడాది సరైన వర్షాలు కురియకపోవడంతో వాగుల్లో నీరు లేవు. గణపయ్యను నిమజ్జనం చేసేందుకు సరిపడేంతగా నీరు లేకపోవడం ఆందోళనకు గురిచేస్తుంది. ప్రస్తుతం వర్షాభావం కారణంగా వాగుల్లోకి, చెరువుల్లోకి నీరు రాలేదు. ఐదు అడుగులు, అంతకుమించి ఎత్తు ఉన్న విగ్రహాలను కోకట్ కాగ్నానదిలో నిమజ్జనం చేస్తారు. చిన్న విగ్రహాలను పట్టణ సమీపంలోని కాగ్నానదిలో చెరువుల్లో నిమజ్జనం చేశారు. ప్రస్తుతానికి నీరు లేకపోవడంతో నిమజ్జన సమయానికి వర్షం కురవాలని భక్తులు కోరుతున్నారు. గతేడాది నీరు సరిపడా ఉన్నాయి. ఈ ఏడాది నీరు లేకపోవడంతో ప్రత్యమ్నాయంగా కోట్‌పల్లి ప్రాజెక్టు నీరును వదిలేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు అనుగుణంగా ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్, పోలీసు శాఖలు సమన్వయంగా ఈ చర్యలవైపు అడుగులు వేయడానికి 24 గంటల సమయం మాత్రమే ఉంది. గతంలో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి నీటి అవసరాన్ని గుర్తించేవారు. మూడు రోజుల వరకు నీటి విషయాలను అధికారయంత్రాంగం గుర్తించ లేదు. తాండూరు పట్టణంలో 250కి పైగా పెద్ద, చిన్న వినాయకులు ప్రతిష్టించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రతిష్ఠించిన 5 రోజులకు నిమజ్జనాన్ని చేయడం ఆనవాయితి. ఆనవాయితి ప్రకారం ఐదో రోజు ఈనెల 29న యాలాల మండల పరిధిలోని కోకట్ కాగ్నానదిలో నిమజ్జనం చేయనున్నారు. నిమజ్జనానికి ఇంకా ఒకేరోజు గడువు మాత్రమే ఉన్నా నదిలో గణనాథులు మునిగేంత నీళ్లు లేవు. కోకట్ ప్రాజెక్టు నీటిని వదిలితే కాగ్నా నదిలోకి నీరు వస్తాయని వినాయక ఉత్సవ నిర్వహకులు మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంత్రి మహేందర్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి కోట్‌పల్లి ప్రాజెక్టు నీటిని వదలాలని ఆదేశించారు. కోట్‌పల్లి ప్రాజెక్టులో 7ఫీట్ల నీరు మాత్రమే ఉంది. ఈ నీరుకాగ్నానదిలో వచ్చేందుకు రెండు రోజుల వరకు సమయం పడుతుంది. నిమజ్జనం నాటికి కోకట్ కాగ్నాలో నీరు చేరే అవకాశం పెద్దగా కనిపించడం లేదు.


గతేడాది కోకట్ కాగ్నానదిలో వినాయ నిమజ్జనం(ఫైల్)

గ్రామపంచాయతీ అభ్యంతరం...

ఈ సారి కోకట్ కాగ్నా నదిలో వినాయకుల నిమజ్జనానికి ఆ గ్రామ పంచాయతీ అభ్యంతరం చెప్పింది. నిమజ్జనం తర్వాత పూర్తిస్థాయిలో నదిలో స్టీలు, మట్టిని తొలగిస్తామని హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధుల హామీతో కోకట్ గ్రామపంచాయతీ కాగ్నా నదిలో నిమజ్జనానికి అంగీకరించింది.

మర్పల్లిలో ఏడీఏ కార్యాలయం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ, మండల వ్యవసాయాధికారులను నియమించిన ప్రభుత్వం అన్నదాతలకు మెరుగైన సేవలు మరింత విస్తృత పరిచేందుకు వ్యవసాయ శాఖలో పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. కొత్తగా మండల వ్యవసాయాధికారులు, విస్తీర్ణాధికారులను నియమించిన ప్రభుత్వం జిల్లాలో కొత్తగా ఒక వ్యవసాయ డివిజన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది.శాఖాపరంగా పర్యవేక్షణ పెంచేందుకు వికారాబాద్ జిల్లాలో ఒక అసిస్టెంట్ డైరక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది ఖరీఫ్ సీజన్ నుంచి ఎకరాకు రూ.4 వేల ఆర్థిక సహాయం అన్నదాతలకు అందజేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించింది. ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి ఒక ఎకరాకు మొత్తం రూ.8 వేల ఆర్థిక సహాయం చేయనున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం .. వాస్తవ సాగు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు రైతు సమగ్ర సర్వే కూడా నిర్వహించింది. సాగు భూముల విస్తీర్ణం లెక్కలు తీసింది. పర్యవేక్షణ పటిష్టవంతంగా ఉండేందుకు వీలుగా అధికారుల సంఖ్య పెంచాలని నిర్ణయించిన ప్రభుత్వం అందుకనుణంగా చర్యలు చేపట్టింది. వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో అసిస్టెంట్ డైరెక్టర్ల కార్యాలయాలు ఉన్నాయి. మర్పల్లిలో ఏర్పాటు కాబోయే అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం పరిధిలో మోమిన్‌పేట, మర్పల్లి, బంట్వారం, కోట్‌పల్లి మండలాలు రానున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే, ఇంతకు ముందు మర్పల్లి, ధారూరులలో ఏడీఏ కార్యాలయాలు ఉండేవి. అయితే అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఒక వ్యవసాయ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మర్పల్లి, ధారూరులోని ఏడీఏ కార్యాలయాలను ఎత్తేశారు. అయితే వికారాబాద్ ఏడీఏ పరిధిలో వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట, బంట్వారం, మర్పల్లి, నవాబుపేట, కోట్‌పల్లి మండలాలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారింది. మర్పల్లి ఏడీఏ బాధ్యతలను జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఏడీఏకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

అంధకారంలో 'అతిథి' గృహం

వికారాబాద్ అర్బన్: పేరుకపోయిన విద్యుత్ బకాయిలను చెల్లించాలని ఎంత చెప్పినా వినకపోవడంతో విద్యుత్ అధికారులు వారి పని వారు చేసుకుపోయారు. వికారాబాద్ అతిథి గృహం విద్యుత్ బకాయిలు చెల్లించాలంటూ అధికారులు ఆర్అండ్బీ అధికారులకు సూచించారు. అయినా వారు వినక పోవడంతో ఆదివారం అతిథి గృహానికి విద్యుత్ కట్ చేశారు. దీంతో వికారాబాద్ అతిథి గృహం అందకారంగా మారింది. జిల్లా కేంద్రమైన వికారాబాద్ అతిథి గృహానికి నిత్యం ప్రజా ప్రతినిధులు వచ్చి వెళతుంటారు. ఈ క్రమంలో అతిథిగృహం కరెంట్ కట్ కావడం, మరి రేపటి నుంచి వచ్చే ప్రజా ప్రతినిధుల పరిస్థితి ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా వికారాబాద్ అతిథి గృహానికి రూ. 45 వేలు చెల్లించాల్సి ఉండగా, పట్టణంలోని మున్సిపల్, వీధి లైట్లు మినహా, మిగిలిన ప్రభుత్వ కార్యాలయాల్లో సుమారు 29 లక్షలు విద్యుత్ బకాయిలు విద్యుత్ శాఖకు కట్టాల్సి ఉంది.



'పార్టీ పటిష్టతకు కృషి చేయండి'

● కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరుణం ప్రహ్లాద్‌రావు



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరుణం ప్రహ్లాద్‌రావు

కొడంగల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరుణం ప్రహ్లాద్‌రావు, రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన బీజేపీ కార్యవర్గ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. బూత్ స్థాయిలో సెప్టెంబరు 17న జాతీయ జెండాను ఎగరవేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు సెప్టెంబరు మొదటి వారంలో రన్ ఫర్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా జాతీయ జెండాలతో నియోజకవర్గ కేంద్రాలలో ర్యాలీలు చేపట్టాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ముందుకెళ్లాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు బంటు రమేష్, కూర వెంకటయ్య, బస్వరాజ్, కరెంట్ రాములు, మదన్, భాస్కర్, చంద్రప్ప, శ్రీనివాస్, బందప్ప ఉన్నారు.

ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా

వికారాబాద్‌లో వాలీబాల్ పోటీలు

వికారాబాద్ అర్బన్: ధ్యాన్‌చంద్ జయంతి 'స్పోర్ట్స్ డే'ను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రీడల, యువజన అభివృద్ధి అధికారి హన్మంత్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి ఉన్న వాలీబాల్ క్రీడకారులు వారి వారి జట్ల వివరాలను 29వ తేదీ ఉదయం 9 గంటల వరకు అందజేయాలన్నారు. ఆ తరువాత వచ్చే జట్లను తీసుకోబడదన్నారు. ఇందులో గెలుపొందిన జట్లకు నగదుతో పాటు జ్ఞాపికలను అందజేయడం జరుగుతుందన్నారు.

'దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలి'

కందుకూరు: దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాలని బీజేపీ శాసనసభ పక్ష నేత గంగాపురం కిషన్‌రెడ్డి కోరారు. ఆదివారం స్వగ్రామమైన తిమ్మాపురంలో గల రామాలయం పక్కన రూ.35లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో 16 సంవత్సరాల క్రితం రామాలయ నిర్మాణం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, స్థానిక సర్పంచ్ హరిత, ఎంపీటీసీ ఈశ్వర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్యయాదవ్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులపై మంత్రి ఆరా

● ఆర్థిక మంత్రితో సమస్యలను ఏకరువు పెట్టిన బంట్వారం గ్రామస్థులు



ఆర్థిక మంత్రి ఈటెలకు సమస్యలను వివరిస్తున్న బంట్వారం గ్రామస్థులు

బంట్వారం: ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీటిని అందించే పనులు ఏ విధంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి ఈటెల రాజేందర్ ఆరా తీశారు. ఆదివారం బంట్వారం మండలంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నల్లాల ద్వారా ఇంటింటికి తాగునీటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటోందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఇదిలా ఉంటే, బంట్వారం మీదుగా వెళుతున్న మంత్రి ఈటెల రాజేందర్‌ను గుర్తించిన నాయకులు వారి మండలంలో నెలకొన్న సమస్యల గురించి ఏకరవు పెట్టారు. బీటీ రోడ్లు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని వారు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ వేయకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా పూర్తిగా బురదమయంగా మారుతోందని వారు ఆయనతో చెప్పారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, మంత్రి ఈటెల రాజేందర్ పర్యటనపై అధికారులకు, నాయకులకు ఎలాంటి సమాచారం లేదు.

'ఉపాధ్యాయ నియమకాలు చేపట్టాలి'

వికారాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.విఠల్, పి సత్యనారాయణరెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. 4 సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియమాలు లేక నిరుద్యోగులు ఎంతో ఆవేదనతో ఉన్నారని కోచింగ్‌ల పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు వృథా చేసుకుంటున్నారన్నారు. పలుసార్లు ప్రభుత్వం ప్రకటనలే ఇందుకు కారణమన్నారు. అలాగే 10వ పీఆర్‌సీ ఆధారంగా కేజీబీవీలలో పనిచేసే స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతనాలు పెంచాలని, ఎస్‌ఓలకు రూ.37వేలు, ఉపాధ్యాయులకు రూ.28 వేలు, పీఈటీలకు రూ.22 వేలు, అకౌంటెంట్‌లకు రూ.20 వేలు, ఏఎన్ఎంలకు రూ. 18 వేలు, కుక్‌లకు రూ.14 వేలు, నాల్గవ తరగతి ఉద్యోగులకు రూ. 13 వేల చొప్పున వేతనాలు కేంద్రప్రభుత్వం లేబర్ చట్టల ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ లేబర్ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వాలని వారన్నారు. ప్రభుత్వ కొలువులోకి 2004 సెప్టెంబర్ తర్వాత చేరిన ఉద్యోగులకు అమలవుతున్న సీపీఎస్ నుంచి బయటకు రావడం అనేది రాష్ట ప్రభుత్వాలదే తుది నిర్ణయమని కేంద్ర స్పష్టం చేసిందని రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలనివారన్నారు. సీపీఎస్ విధానంఅమలు చేయడం చేయకపోవడం అనేది రాష్ట్ర ప్రభుత్వాలదే తుది నిర్ణయమని వారన్నారు.



కులకచర్లలో కు.ని ఆపరేషన్‌ల నిలిపివేత.!

● ఇబ్బందులు పడుతున్న బాలింతలు



కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం

కులకచర్ల: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరం నిలిచిపోవడంతో ఆ ప్రాంత బాలింతలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎనిమిది నెలలుగా ఆసుపత్రిలో కు.ని ఆపరేషన్‌లు నిలిచిపోవడంతో ఎప్పుడు ఏర్పాటు చేస్తారంటూ మహిళలు వేచి చూస్తున్నారు. ఒకప్పుడు ఇదే ఆసుపత్రిలో ప్రతి కు.ని శిబిరంలో 80 నుంచి 100 వరకు ఆపరేషన్‌లు జరిగేవి. కులకచర్ల, దోమ, గండీడ్, మహ్మదాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని మహిళలు ఇక్కడే ఆపరేషన్‌లు చేయించుకునేవారు. గత జనవరి నుంచి కలెక్టర్ ఇక్కడ ఆసుపత్రిలో కూ.ని శిబిరాలను నిలిపివేశారు. ప్రసుత్తం పరిగి, వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కు.ని శిబిరాలు కొనసాగుతున్నాయి. అక్కడికి వెళ్లలేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇక్కడే జరిగే బటన్‌హోల్డ్ కు.ని శిబిరానికి మహిళలు ఉదయం వచ్చి ఆపరేషన్ చేయించుకుని సాయంత్రం వెళ్లేవారు. ఇప్పుడు పరిగి, వికారాబాద్ వెళ్లి ఆపరేషన్ చేయించుకునేందుకు 2 రోజులు పడుతుందని పలువరు మహిళలు తెలిపారు. జనాభా నియంత్రణలో భాగంగా ఒక్కరు లేదా ఇద్దరు కుటుంబ నియంత్రణ పాటించాలని ప్రభుత్వం ఒక పక్క ప్రచారం చేసున్నా ఇక్కడ కు.ని శిబిరం నిలపివేయండంతో మహిళలు ఆపరేషన్లకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడింది. దీనిని ఆదనుగా బావించిన కొందరు ఆరోగ్య సిబ్బంది కాన్పులకు, కు.ని ఆపరేషన్‌ల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు పంపించి కమిషన్‌లు పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాంత మహిళల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని కు.ని ఆపరేషన్ శిబిరాలు నిర్వహించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

'ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి'

పరిగి: ఎస్ఎస్ఏలో కాంటాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న వారికి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యు.విఠల్, ఎస్ఎస్ఏ ఉద్యోగ సంఘం రాష్ట్ర బాధ్యుడు టి.రవికుమార్, జిల్లా బాధ్యులు శ్రీశైలం, పరిగి మండల అధ్యక్షుడు జి.వెంకట్‌రాంలు, రాఘవేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం పరిగి ఎమ్మార్సీలో ఎస్ఎస్ఏ ఉద్యోగులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎస్ఎస్ఏలో పని చేస్తున్నవారికి సమాన పనికి, సమానవేతం ఇవ్వాలని కోరారు. టెర్మినేషన్ లేకుండా 12 నెలలపాటు జీతాలు ఇచ్చి, మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణరెడ్డి, నాయకులుపాల్గొన్నారు.

ఘనంగా పూజలందుకుంటున్న గణనాథుడు

కులకచర్ల: మండల పరిధిలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల దగ్గర భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మూడో రోజు ఆదివారం పలు మండపాల దగ్గర ఉదయం, సాయంత్రం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులకచర్ల చౌరాస్తాలోని వినాయక మండపం దగ్గర యువజన సంఘం ఆధ్వర్యంలో పూజలు చేశారు. మందిపాల్ గ్రామంలో ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినాయకుడికి పూజల నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులతో పాటు సింగిల్ విండో డైరక్టర్ నాగరాజు యాదవ్ పాల్గొన్నారు. కులకచర్ల గ్రామ పరిధిలోని అంగడిబజార్‌లో నెలకొల్పిన వినాయకుడికి ఆదివారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల రజక సంఘం అధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు లక్ష్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: వినాయక ఉత్సవాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణేశులకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. సర్వవిఘ్నాలను పారద్రోలి భక్తులను కాపాడే గణనాథుణ్ణి భక్తి శ్రద్దలతో పరిగి పట్టణంలో పాటు మండల ప్రజలు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారు. పరిగి పట్టణంలో గల్లిగల్లిలో వినాయక మండపాలను వివిధ రూపాలలో ఆలంకరణ చేయడంతో ఆ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. పోటాపోటిగా ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు.



రజక సంఘ ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న నాయకులు



దోమ ఇందిరమ్మ కాలనీలోని వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న చిన్నారులు

గణేశుడికి నిమజ్జనం

పరిగిలో ప్రతిష్ఠించిన పలు గణనాథులకు ఆదివారం నిమజ్జనం చేశారు. పరిగిలోని ఖాన్‌కాలనీలో ప్రతిష్ఠించిన గణేశుడి, అయ్యప్పకాలనీలో ప్రతిష్ఠించిన వినాయకులను మూడు రోజుల సందర్భంగా యువకులు ట్రాక్టర్లపై గణేశులను ఏర్పాటు చేసి పట్టణంలో ఊగిరేంపు నిర్వహించారు. అనంతరం లక్నాపూర్ చెరువులో నిమజ్జనాలు చేశారు.

దోమలో...

దోమ: మూడు రోజులుగా ప్రత్యేక పూజలు అందుకును గణనాథులకు ఆదివారం నిమజ్జనం నిర్వహించారు. దోమ ఇందిరమ్మ కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఆదివారం కాలనీ చిన్నారులు వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ సమీపంలోని కుంటలో నిమజ్జనం చేశారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన వినాయకుడిని గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్తూ గణపతి బొప్పా మోరియా అంటూ నినాధాలు చేస్తూ సాయంత్రం సమయంలో గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

2019లో బీజేపీదే అధికారం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రహ్లాద్‌రావు

పరిగి: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు అన్నారు. ఆదివారం పరిగిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపడతున్న సంక్షేమ పథకాలు, పాలనతీరుపై ప్రపంచ దేశాలే ప్రశంసిస్తున్నాయని తెలిపారు. తెలంగాణలో కూడా బీజేపీ అనుకూల పవనాలు వీస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బి.రాంచంద్రయ్య, బాలకిష్టారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వేముల పెంటయ్య, బిజేవైఎం జిల్లా కార్యదర్శి హరికృష్ణ, మండల అధ్యక్షుడు శ్రీశైలం, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

పరిగి సీఐకి సన్మానం



సీఐ నాగేశ్వర్‌రావును, వార్డెన్ వెంకట్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కులకచర్ల: ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగులను ప్రభుత్వం గుర్తిస్తుందని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ సీఐగా పరిగి సీఐ నాగేశ్వర్‌రావు, ఉత్తమ వార్డెన్‌గా పరిగి ఎస్సీ హాస్టల్ వార్డెన్ వెంకట్ ఎంపికై అవార్డులు పొందారు. వీరికి ఆదివారం కులకచర్లలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే వారిని సన్మానించి మాట్లాడారు. ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగులకు ప్రజలల్లో గుర్తింపుతో పాటు ప్రభుత్వం గుర్తిస్తుందని, ఉత్తమ సేవలు అందించి అవార్డులు పొందడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వార్డెన్ వెంకట్, సర్పంచ్ జానక్‌రాం, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలి

మాజీ ఎంపీపీ సురేందర్‌గౌడ్

పూడూరు: గౌడ కులస్థుల సమస్యల సాధనకు అందరూ సంఘటితం కావాలని పూడూరు మాజీ ఎంపీపీ సురేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎన్కెపల్లిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో మండల స్థాయి గౌడ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు ఎంతో ఆర్థిక వృద్ధిని సాధించిన గౌడ కులస్థులు నేడు నిరుపేదలుగా మారుతున్నారన్నారు. గ్రామాల్లో మద్యం అందుబాటులో ఉండటంతో కల్లుక్రమవిక్రయాలు పడిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

'సీఎం కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం'

పరిగి: ప్రభుత్వ పథకాలను పేదలు సేద్వినియోగం చేసుకోవాలని పరిగి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎస్.భాస్కర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సయ్యద్‌మల్కాపూర్ గ్రామంలో కల్యాణలక్ష్మీ, శాదీముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదల సంక్షేమ కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. పేదల కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాలను అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో ఖదీర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్

పరిగి: ఉపాధ్యాయుల సమస్యల సాధనే లక్ష్యంగా పీఆర్‌టీయూ పని చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శివకుమార్, కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పరిగిలోని జడ్పీహెచ్‌ఎస్‌నెం.01 పాఠశాలలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. పాతపెన్షన్ విధానం కోసం పీఆర్‌టీయూ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులేదన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు టి.వెంకటయ్య, ఎస్.వెంకటయ్య, మండల బాధ్యులు విజయ్‌కుమార్, ఉస్మాన్‌అలీ, వీరేశం, నాయకులు శ్రీశైలం, బాలకిష్టారెడ్డి, నారాయణ, రామాంజనేయులు తదిరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శివకుమార్

మండల కమిటీ ఎన్నిక..

పరిగి: పీఆర్‌టీయూ పరిగి మండల కొత్త కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అసోసియేట్ అధ్యక్షుడిగా కావలి శ్రీశైలంముదిరాజ్, కొత్త మండల అధ్యక్షుడిగా ఇ.విజయ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా ఎండీ ఉస్మాన్‌అలీ, మహిళా ఉపాధ్యక్షులుగా కె.రుక్మిణి, కార్యదర్శి అనురాధ, ప్రదాన కార్యదర్శులు రవీందర్, బి.శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, కార్యదర్శులుగా జైపాల్‌రెడ్డి, బాలక్రిష్ణ, లాలయ్య, ఉపాధ్యక్షులుగా శ్యాంసుందర్, రఘువీర్, ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, బలరాం, విజయభాస్కర్‌రెడ్డి, తస్లీం ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా హన్మంత్, రాజశేఖర్‌రెడ్డి వ్యవహరించారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు

పరిగి: పరిగి పట్టణంలో సెప్టెంబర్ ఐదున నిర్వహించనున్న గణేశ్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆంజనేయులు, ఎస్ఐ కృష్ణ, పట్టణ ఉత్సవ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు ఎం.నాగేశ్వర్, జి.భీమయ్య అన్నారు. ఆదివారం పరిగిలోని ధర్మశాలలో జరిగిన ఉత్సవ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ, వినాయక మండపాల దగ్గర విధిగా కమిటీ సభ్యులే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి మండపం దగ్గర ఇద్దరు బాధ్యులు తప్పకుండా ఇరవైనాల్గు గంటలు ఉండాలని సూచించారు. నిమజ్జనం ఊరేగింపులో అందరినిక కలుపుకోని శోభయాత్రను కొనసాగించాలన్నారు. ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూసుకునే బాధ్యతను తీసుకోవాలని కోరారు. వినాయకుల సామూహిక శోభయాత్రను మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభించి, సాయంత్రం ఆరు గంటలకు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసే స్వాగత వేదిక దగ్గరకు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. నిమజ్జన ఉత్సవాలు విజయవంతంగా జరిపేందుకు అందరూ సహకరించాలని కోరారు. నిమజ్జనం తర్వాత సెప్టెంబర్ 10న మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. సమావేశంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, ఆయా మండపాల ప్రతినిధులు ప్రతినిధులు కె.హన్మంత్, సత్యంసేట్, నందు, బొట్టు కృష్ణ, ఎం.శేఖర్, ఆర్.శ్రీనివాస్, చిన్ననర్సింహులు, వెంకటేశ్, కృష్ణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'గిరిజన తండాలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలి'

కులకచర్ల: గిరిజన తండాలు ప్రత్యేక రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు జరిగితేనే అభివృద్ధి చెందుతాయని లంబాడి సేనా రాష్ట్ర అధ్యక్షుడు రాములునాయక్ తెలిపారు. ఆదివారం కులకచర్లలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గిరిజన తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు జరిగితే అభివృద్ధికి నోచుకోవని రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు జరిగితేనే అభివృద్ధి చెందుతాయన్నారు. తెలంగాణ ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల సమస్యలు తీర్చేందుకు ముందుకు రావడం లేదన్నారు. గిరిజన తండాలు నేడు మౌలిక వసతులు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. రోడ్డు, మంచినీటి సౌకర్యం, సీసీ రోడ్లు, మురుగు కాలువలు తండాల్లో జరుగడం లేదన్నారు. ఎంతో మంది గిరిజన విద్యా వంతులు ఉద్యోగాలు లేక నిరుత్సాహంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో కులకచర్ల సర్పంచ్ జానక్‌రాం, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కులకచర్లలో మాట్లాడుతున్న లంబాడి సేనా రాష్ట్ర అధ్యక్షుడు రాములునాయక్

'భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదు'

కొడంగల్‌రూరల్: మండలంలో వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం సరైంది కాదని సీఐటీయూ నాయకులు బుస్సచంద్రయ్య, ఏజెన్సీ కార్మికులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 20 సంవత్సరాలుగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అందించిన కార్మికులను రోడ్డు పాలు చేయడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని ఏజెన్సీ మహిళలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రమీల, ఆశమ్మ, పద్మ, రాధాబాయి, ఎల్లమ్మ, లక్ష్మీ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

మూగబోయిన 'మీన' ప్రపంచం

ప్రారంభం కానీ రేడియో ప్రసారాలు
విజ్ఞానానికి దూరమవుతున్న విద్యార్థులు



దౌల్తాబాద్: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు మానసికోల్లాసం కలిగించేందుకు విషయాన్ని సులభంగా అర్థం అయ్యే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మీన ప్రపంచం పేరుతో రేడియో పాఠశాలలను నెలకోల్పింది. ప్రతి సంవత్సరం జూలై మాసం వచ్చిందంటే ప్రతీ పాఠశాలలో మీన ప్రపంచం రేడియో పలుకులు వినిపించేవి. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఆ పాఠాలు వినబడటం లేదు. ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ విషయంలో ఎలాంటి ప్రణాళికను రూపొందించకపోవడం గమనార్హం. దీంతో అసలు ఈ ఏడాది మీన ప్రపంచం పాఠాలు నిర్వహిస్తారా లేదా అనే సందేహం నెలకొంది. ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరక, బోధనలో మార్పు రాక విద్యార్థులు నష్టపోతున్నారు. మండలంలో 62 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా అందులో 4వేల 850 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి విందాం...నేర్చుకుందాం అనే రేడియో పాఠాలు వారంలో 5 రోజుల పాటు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 11:15 నుంచి 11:45 వరకు వినిపించాలి. ఉన్నత పాఠశాలల్లో, ప్రాథమికోన్నత పాఠశాలల్లో వినిపించాల్సి ఉంటుంది. 14 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు సమాజంలో నైతిక విలువలు, జీవన నైపుణ్యాలు, లింగ వివక్ష, చైతన్యవంతులను చేయడం, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వివిధ అంశాలపై రేడియో పాఠాలు ఉంటాయి. వారంలో ఒక రోజు ఉపాధ్యాయులకు రేడియో ద్వారా బోధన విధానంపై ఉన్నత విద్యాధికారులతో అవగాహన కల్పిస్తారు.

అందని ఆదేశాలు...

పాఠశాలల ప్రారంభంలోనే రేడియో పాఠాలకు సంబంధించి ప్రతి రోజు ఏం బోధించాలో రాష్ట్ర విద్యాశాఖ నుంచి ప్రణాళికను విడుదల చేస్తారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలకుపైగా గడుస్తున్నా నేటికీ ఆదేశాలు రాలేదు. దీంతో ఈ కార్యక్రమం అమలు అవుతుందో...లేదోననే సందేహం నెలకొంది. చాలా వరకు పాఠశాలల్లో రేడియోలు పని చేయడం లేదని సమాచారం. మరి కొన్ని చోట్ల రేడియోలను బీరువాల్లో ఉంచారు.



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న నాయకులు

అబ్దుల్ సాహెబ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

కొడంగల్: చిట్లపల్లి దర్గాలో మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తదితరులు పూజలు నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని చిట్లపల్లి అబ్దుల్ సాహెబ్ దర్గాలో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి తదితర కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. గతంలో 20 సంవత్సరాల క్రితం దర్గాను సందర్శించుకొని తిరిగి మరోసారి దర్గాను దర్శించుకోవడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన విందులో పాల్గొని తిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరాంరెడ్డి, వెంకట్‌రాములుగౌడ్, దామోధర్‌రెడ్డి, సలీం, మథిన్, కృష్ణంరాజు, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి, నర్సింహరెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మలుపు.. ప్రమాదానికి పిలుపు

● కనిపించని సూచికలు ● ఆందోళనలో వాహనదారులు



ప్రమాదకరంగా ఉన్న మలుపు

కొడంగల్: ప్రమాదభరితంగా ఉన్న రహదారుల మలుపుల్లో సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులకు ఎప్పుడు ప్రమాదం సంభిస్తుందోననే ఆందోళన నెలకొంది. మండల పరిధిలోని యద్గీర్ రోడు మైసమ్మ ఆలయం దగ్గర ఉడిమేశ్వరం గ్రామ సమీపంలో ప్రమాదభరితంగా ఉన్న మలుపులు ఉన్నాయి. అదే విధంగా కొడంగల్ నుంచి తుంకిమెట్లకు వెళ్లే రహదారుల్లో 8 ప్రమాదకర మలుపులు ఉండటంతో సూచిక బోర్డులు లేక వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. వంతెనలు ప్రమాదభరితంగా ఉన్నా ఎలాంటి సూచిక బోర్డులు లేవు. దౌల్తాబాద్ వాగు దగ్గర ప్రమాదభరితమైన వంతెన, మూల మలుపు ఉండటంతో రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో వాహనదారులకు కంగారు తప్పడం లేదు. అదే విధంగా పలు చోట్ల ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరి కొన్ని ప్రాంతాల్లో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి. మలుపులు ఉన్న చోట రోడ్డుకు ఇరువైపులా సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తీర్ణ పనుల్లో భాగంగా రోడ్డు నిర్మాణం పూర్తయి 2 సంవత్సరాలు గడుస్తున్నా ప్రధాన కూడళ్లు, మూల మలుపుల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని మండల వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన కూడళ్లు, మూల మలుపుల్లో సూచిక బోర్డులు, రహదారుల వెంబడి గ్రామాల పేర్లను చూయించే బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గణనాథుడిపై ఆడిన పాము

వింతను చూసేందుకు తరలివచ్చిన జనం



కొడంగల్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడ వాడల్లో గణనాథుల ప్రతిష్టాపన చేపట్టారు. నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం బాలంపేట్ గ్రామంలో సాయి ఫ్రంట్ ఆధ్వర్యంలో కుమ్మరివాడలో ప్రతిష్టించిన గణనాథుడిపై ఆదివారం మధ్యాహ్న సమయంలో పాము విగ్రహంపైకి వెళ్లి ఆడటం చోటు చేసుకుంది. ఈ విషయాన్ని ఉత్సవ కమిటి సభ్యులు గ్రామస్థులకు వివరించడంతో చుట్టు పక్కల ప్రజలు చూసేందుకు తరలివచ్చారు. విగ్రహం తలపై దాదాపు గంట పాటు పాము నిల్చోవడం వింతగా భావించిన ప్రజలు ప్రత్యేక పూజలు చేపట్టారు.

పూజలందుకుంటున్న గణనాథులు..

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణనాథులను వీధుల్లో ప్రతిష్టించారు. వినాయకుల ప్రతిష్టాపనలో యువకులు పోటాపోటీగా ఎత్తైన విగ్రహాలతో పాటు వివిధ రూపాల్లో ఉన్న విగ్రహాలను, మట్టి వినాయకులను ప్రతిష్టించారు. స్థానిక లాహోటి, బాకారం, కాలనీల్లో మట్టి వినాయకులను ప్రతిష్టించడం ప్రజలను ఆకట్టుకుంది. అంబేద్కర్ చౌరస్తా, వినాయక చౌరస్తా, కార్గిల్ కాలనీ, గాంధీనగర్, కలాల్ వీధి, బాలాజీనగర్, ఇంద్రానగర్, వడ్డర్‌గల్లీ, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో వినాయకుల ప్రతిష్టాపన చేశారు. వినాయకుల ప్రతిష్టాపనతో 11 రోజుల పాటు ప్రత్యేక పూజలతో నిమజ్జనం చేయనున్నారు. నిష్టలతో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో తీర్థప్రసాదాలను అందిస్తారు. దీంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.



లాహోటి కాలనీలో గణనాథుడు

'విధి నిర్వహణలో వీఆర్వోల సేవలు మరువలేనివి'

కొడంగల్: కొంతకాలంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన ఆర్ఐ, వీఆర్వోల సేవలు మరువలేనివని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, హన్మంత్‌రెడ్డి, వినోద్ తదితరులు కొనియాడారు. కోడంగల్ మండలంలో ఆర్ ఐగా విధులు నిర్వహిస్తున్న ఆనంద్, మండల పరిధిలోని అంగడిరాయిచూర్ వీఆర్వో సాయిరెడ్డి, రావుల్‌పల్లి వీఆర్వో ప్రతాప్‌రెడ్డి, రుద్రారం వీఆర్వోలు తదితరులు ఇటీవల తాండూరు ప్రాంతానికి బదిలీపై వెళ్లారు. ఇందుకు గాను ఆదివారం మండల పరిధిలోని అంగడిరాయిచూరులో బదిలీపై వెళ్లిన వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎన్నో సంవత్సరాలుగా ఆర్ఐ, వీఆర్వోలు ప్రజలకు సేవలు అందించడం మరువలేనివన్నారు. వీరు ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో ఉండి మరింత ప్రజా సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, నారాయణరెడ్డి, భాగ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

రోడ్లపై పంట నూర్పిడి.. ఇబ్బందుల్లో వాహనదారులు



రోడ్డుపై నూర్పిడి చేస్తున్న రైతులు

కొడంగల్: రైతులు పొలాల్లో పండించిన పంటలను రోడ్లపై నూర్పిడి చేయడంతో వాహనదారులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మండల పరిధిలోని టేకుల్‌కోడ్ సమీపంలోని రోడ్డుతో పాటు యాద్గీర్, హైదరాబాద్, తాండూర్ రోడ్లలో రైతులు పొలాల్లో పండించిన పంటలను రోడ్లపై వేసి నూర్పిడి చేస్తుండటంతో ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో రోడ్డు పక్కన పంటను కుప్పగా వేయడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్లపై నూర్పిడిలు చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

బాల్యవివాహం అడ్డుకున్న చైల్డ్‌లైన్ ప్రతినిధులు

దౌల్తాబాద్: మండలంలోని దేవర్‌ఫస్లవాద్ గ్రామంలో మైనర్ బాలిక వయస్సు 15 ఏళ్ల వివాహాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 1098 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం అందించడంతో చైల్డ్ లైన్ ప్రతినిధి హన్మంతు రెడ్డి గ్రామానికి చేరుకుని విచారించారు. కర్నాటక రాష్ట్రంలోని మూదేళి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి మైనర్‌బాలికను ఇచ్చి వివాహం జరిపించేందుకు ఆదివారం దేవర్‌ఫస్లవాద్ గ్రామంలో నిశ్చితార్థం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. చైల్డ్ లైన్ సిబ్బంది బాల్యావివాహాలు అడ్డుకోవాల్సిన వారే ఇలా వివాహాలు జరిపిస్తే ఏలా అని అంగన్‌వాడీ కార్యకర్తను నిలదీశారు. బాలిక తల్లిదండ్రులతో చైల్డ్ లైన్ ప్రతినిధి లిఖితపూర్వకంగా తమ కూతురుకు వివాహం 18 ఏళ్లు నిండకనే పెళ్లి జరిపిస్తామని రాసి ఇచ్చారు. గ్రామాల్లో ఎక్కడైన మైనర్‌బాలికలకు వివాహాలు జరిగితే ఆపాల్సిన బాధ్యతగల వ్యక్తి ఇలా చేయడం చట్ట విరుద్ధం అని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చైల్డ్‌లైన్ ప్రతినిధులు తెలిపారు.



బాలాజీ ఆలయంలో ముగ్గుల పోటీలు

బంట్వారం : మండల పరిధిలోని తొర్మామిడి గ్రామంలోని బాలాజీ ఆలయంలో వరసిద్ధి బాలవినాయక కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగులయ్య, పంది వెంకటయ్య, వీరేశం, వరసిద్ధి బాలవినాయక కమిటీ సభ్యులు బలవంత్‌రెడ్డి, రాజులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

'పేద ప్రజలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం అండ'

నవాబుపేట : టీఆర్‌ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి గ్రామంలో టీఆర్‌ఎస్ కార్యకర్త కుమ్మరి మల్లేషం అనారోగ్యంతో మృతి చెందాడు. పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున పార్టీ తరపున అతని భార్య మంజులకు రూ.2లక్షల చెక్కును ఆదివారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీనవర్గాల కోసం టీఆర్‌ఎస్, కేసీఆర్ ఎల్లప్పుడు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాండురంగారెడ్డి, జడ్పీటీసీ రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ, కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌లు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి నామ సంకీర్తనే నిజమైన సాధనం

డాక్టర్ జంధ్యాల సుమన్



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ జంధ్యాల సుమన్

వికారాబాద్ అర్బన్ : అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, విపరీతమైన స్వేచ్ఛ, భావ ప్రకటనతో కలుషితమైన నేటి సమాజంలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకుని, ప్రతి మానవుడు బాగుపడాలంటే భారతీయ నాగరికత సంస్కృతి, నామ సంకీర్తనే నిజమైన సాధనమని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జంధ్యాల సుమన్‌బాబు అభిప్రాయపడ్డారు. ఆదివారం పట్టణంలోని శ్రీ సత్యసాయి జ్ఞానకేంద్రం 15వ వార్షికోత్సవ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ద్వాపర యుగంలో జన్మించిన శ్రీ కృష్ణ పరమాత్మ అంశంగా కలియుగంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అవతారమెత్తడం జరిగిందన్నారు. శ్రీకృష్ణ పరమాత్మునివలె భగవాన్ సాయిబాబా జన జనోద్ధరణకు అనేక సేవలందిస్తూ జగత్రక్షకు సేవకుడిగా జన్మించానని ప్రకటించుకున్నారన్నారు. ధర్మ రక్షణ కోసం బాబా అవతారమెత్తడం భారతీయ పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. ప్రముఖ వైద్యులు, సాహితీవేత్త రాఘవేందర్‌రావు మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అవతార పురుషుడని అందుకే వారిని అన్ని మతాల వారు ఆదరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పున్నయ్య, డాక్టర్ హరితి ద్వారకనాథ్, బందెప్పగౌడ్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతును నొక్కేస్తున్న సర్కార్

విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు నర్సింహులు

వికారాబాద్ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమైందని విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. ఆదివారం స్థానిక అతిథిగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా గొంతును అణచివేయడుకు కుట్రలు పన్నుతుందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని, రైతాంగ సమస్యలపై ప్రత్యేక కమిటీలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై అన్ని రాజకీయ పార్టీల మద్దతు తీసుకుని ముందుకు వెళ్లేందుకు జేఏసీ నిర్ణయించిందన్నారు. అమరుల స్ఫూర్తి యాత్రను త్వరలో వికారాబాద్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యావంతుల వేదిక నాయకులు రాజమోళి, సంజీవరెడ్డి ఉన్నారు.

పంటల రక్షణకు చర్యలు

- అడవి పందుల నివారణకు ఈ పద్ధతులు పాటించాలి
- వ్యవసాయాధికారుల సూచనలు

ధారూరు : అడవి పందుల బెడద నుంచి రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. మండలంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, జొన్న, పత్తి, కంది, పెసర, మినుము తదితర పంటలను అడవి పందులు రాత్రిపూట పంటలను నాశనం చేస్తున్నాయి. అడవి పందులను పొలాల్లోకి రాకుండా రైతులు కొన్ని పద్ధతులను పాటిస్తే ఫలితం ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

చీరలు కట్టే పద్ధతి

పంట పొలాల చుట్టూ కర్రలను పాతి వాటికి రంగు రంగుల పాత చీరలను చుట్టూ కట్టాలి. రాత్రి సమయంలో ఈ చీరల స్పర్శకు అడవి పందులు బయపడి పారిపోతాయి.

గంధకం, పందికొవ్వు మిశ్రమం

పందికొవ్వు నూనెను సేకరించి ఈ నూనెకు గంధకం పొడిని కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. పంట పొలం చుట్టూ 3మీటర్ల ఎడంతో కర్ర దుంగలు పాతుకోవాలి. ఈ కర్ర దుంగలకు కొబ్బరి తాడును భూమికి ఒక అడుగు ఎత్తు ఉండేలా మూడు వరసలను బిగుతుగా లాగి కట్టుకోవాలి. ఈ తాడుకు పంది కొవ్వు మిశ్రమాన్ని దట్టంగా పూయాలి. మిశ్రమం నుంచి వెలువడిన ఘాటైన వాసనలు అడవి పందులకు శ్వాసపరమైన ఇబ్బందులు కలుగజేస్తాయి. ఈ వాసనను పసిగట్టి అడవి పందులు దూరం నుంచే వెనక్కి వెళతాయి.



అడవి పంది

ఊరపందుల పెంట మిశ్రమం

ఊరపందులను పెంట మిశ్రమం సేకరించి నీటితో కలిపి ద్రావణంగా తయారుచేసి వడపోయాలి. పంట పొలం చుట్టూ ఒక అడుగు వెడల్పు ప్రాంతాన్ని చదును చేసి నీటితో తడపాలి. వడగట్టిన ద్రావణాన్ని తడిచేసిన ప్రాంతంలో పిచికారి చేసినట్లయితే ఆ వాసనకు పంట పొలాల్లోకి అడవి పందులు రావు.

పొగ పెట్టే పద్ధతి

ఊరపందుల పేడ పిడకలను సేకరించి మట్టి కుండల్లో పెట్టి కాల్చాలి. ఈ కుండల్లో నుంచి వచ్చే పొగ వాసనకు రాత్రి సమయాల్లో పంట పొలాల్లోకి అడవి పందులు రాకుండా ఉంటాయి.



పంటలకు చీరలు కట్టే పద్ధతి

పిశపు ఎర పద్ధతి

వంద గ్రాముల గోధుమ పిండిలో ఒక పెద్ద ఎల్లిపాయ లేదా వెల్లుల్లిని మెత్తగా పొడిచేసి ఉండలుగా చేసుకుని పొలం చుట్టూ గట్ల మీద మూడు నుంచి నాలుగు రోజుల వరకు పెట్టాలి. అడవి పందులు వీటికి అలవాటు పడిన తరువాత ఈ ఉండలకు సోడియం మోనోఫ్లోరో ఎసిటేట్ లేదా వార్‌ఫెరిన్ మందును ఉండలకు కలిపి పెట్టాలి. ఈ ఉండలను తిన్న అడవి పందులు అజీర్ణానికి లోనై పొలాల్లోకి రావు.

ఫోరేట్ గులికల పద్ధతి

ఫోరెట్ గులికలను ఒక కిలో ఇసుకలో కలిపి గుడ్డ సంచిలో కాని, ప్లాస్టిక్ సంచిలో మూటగా కట్టి చిన్న రంధ్రాలు చేసి పంట చుట్టూ ఒక అడుగు దూరంలో కర్రలకు కట్టాలి. గాలి ద్వారా ఫోరెట్ గులికల వాసన ఘాటుగా వచ్చి అడవి పందులు వాసన తట్టుకోలేక పొలాలకు రాకుండా వెనక్కి వెళతాయి. అలాగే కుళ్లిన లేదా మామూలు కోడిగుడ్లను ద్రవణంగా తయారుచేసి 20మిల్లీ లీటర్లను ఒక లీటరు నీటికి కలిపి పొలం చుట్టూ భూమిపై పిచికారి చేసుకోవాలి. ఈ వాసనకు అడవి పందులు పంట పొలాల్లోకి రాకుండా వెనుదిరుగుతాయి. వీటితోపాటు తీగ కంచె పంట పొలాల చుట్టూ కట్టడం, ఇనుప వల కంచెను ఏర్పాటు చేసుకోవడం, సౌరశక్తి కంచెను ఏర్పాటు చేయడం వల్ల అడవి పందులను పొలాల్లోకి రాకుండా నిరోధించవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

'ఓంశాంతి'కి విద్యార్థిలా వస్తా

విద్యామౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న విద్యామౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్

వికారాబాద్ అర్బన్ : ఓం శాంతికి ఇప్పటి నుంచి ఒక విద్యార్థిలా రావడానికి నేను ఇష్టపడతానని విద్యామౌలిక వసతుల కల్పన సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఓం శాంతి బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మధు అక్కయ్య ఆధ్వర్యంలో శాంతి సద్భావన బైక్ ర్యాలీని నిర్వహించారు. అంతకుముందు బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి నాగేందర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన ప్రాంతంలో ఇంత మంచి ఓం శాంతి నిలయం ఉందని నాకు తెలియదని ఇక్కడికి మొదటిసారి వచ్చినప్పటికీ ఇక్కడి విలువలు, పరమాత్ముని ఏ విధంగా కొలవాలని విషయాలు అర్థమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పరమాత్ముని సందేశాన్ని బీకే లక్ష్మి తెలియజెప్పారు. ప్రపంచంలో పరమాత్ముడు ఒక్కడే అని అతడే జ్యోతి స్వరూపమైన బిందు అన్నారు. ప్రతి మనిషి ఆత్మగా భావించి పరమాత్ముని కొలిచినప్పుడు ఆ పరమాత్ముడి కృప మనపై ఉంటుందన్నారు. అనంతరం ఓం శాంతి నిలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించి కొత్తగడి, ఆలంపల్లి, ఎంఐజీ మీదుగా మండల పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి వరకు ర్యాలీ నిర్వహించి ఓంశాంతి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, ఎంపీడీవో సత్తయ్య, కౌన్సిలర్ రాజమల్లయ్య, మేక చంద్రశేఖర్, నాయకులు సత్వర్ అలీ, పాండు, పట్టణ ప్రముఖులు, బ్రహ్మకుమారులు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

'ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి'

వికారాబాద్ రూరల్ : ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని బీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు సి.బాలయ్య అన్నారు. ఆదివారం స్థానిక టీఎన్‌జీవో భవనంలో బహుజన సమాజ పార్టీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 ఎన్నికల్లో బీఎస్‌పీని అధికారంలోకి తీసుకువస్తామన్నారు. అందుకు సంబంధించి ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలన్నారు. నియోజకవర్గం, మండల, గ్రామాల వారీగా కమిటీలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్లు పెద్ది అంజయ్య, గౌతమ్‌కుమార్, కాశీనాథ్, వెంకటరత్నం, జిల్లా ఉపాధ్యక్షుడు శాంతప్పలు పాల్గొన్నారు.

సబ్సిడీ గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ యామిని, పశువైద్యాధికారి

ఇంటర్వ్యూ



వికారాబాద్ అర్బన్ : పశుగ్రాసం కోసం సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల పశువైద్యాధికారి డాక్టర్ యామిని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్ర : రైతులకు గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయా ?

జ : గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం 800 కేజీలు మండల ప్రజల కోసం ఉంచడం జరిగింది. అవసరం ఉన్న వారు సబ్సిడీపై తీసుకోవచ్చు.

ప్ర : వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు ఏమిటి ?

జ : పశువులకు కొత్తగడ్డి తినడం వల్ల ఎక్కువగా గొంతువాపు వ్యాధి, గొర్రెలకు చిటుకవ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ప్ర : వ్యాధి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ : వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు వ్యాక్సిన్‌ను అందించడం జరుగుతుంది. పశువులకు వచ్చే వ్యాధులను పశువైద్యాధికారుల దృష్టికి తీసుకురావాలి.

రక్తదాతలకు పండ్లు పంపిణీ

తాండూరు: వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి వారికి యంగ్‌లీడర్స్ అధ్యక్షుడు రోహిత్‌రెడ్డి పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. లక్ష మంది రక్తనమూనాలు సేకరించడమే ధ్యేయంగా శిబిరాలను కొనసాగిస్తున్నామని వివరించారు. ఆయన వెంట యంగ్‌లీడర్స్ ప్రతినిధి మురళికృష్ణ తదితరులున్నారు.



అసంపూర్తిగా పంచాయతీ భవన నిర్మాణం



బేస్‌మెంట్ లెవల్‌లో నిలిచిపోయిన పంచాయతీ భవనం పనులు

తాండూరు రూరల్: మండలంలోని చెనిగేష్‌పూర్ గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణం పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. భవన నిర్మాణానికి బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మించి నెలలు గడుస్తున్నా పనులు మాత్రం పూర్తికావడం లేదు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద రూ.13లక్షలను మంజూరు చేసింది. అయితే కాంట్రాక్టర్ 6నెలల క్రితం పనులు మొదలు పెట్టారు. గతంలో పాత పంచాయతీ భవనం కూలగొట్టి నూతన భవన నిర్మాణానికి పునాదులు వేశారు. నిర్మాణ పనుల్లో భాగంగా బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మించారు. అప్పట్లో నిర్మాణ పనులు చూసి ఈ ఏడాది భవనం అందుబాటులోకి వస్తుందని భావించారు. కానీ ప్రస్తుతం అర్ధాంతరంగా నిలిచిపోయి నిర్మాణ పను లు నిలచిపోయి 5నెలలు గడిచిన ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రామస్తులు ఎవరైనా పంచాయతీ కార్యాలయానికి వెళ్లి చెప్పుకుందామన్నా అక్కడ భవనం లేకపోవడం, కార్యదర్శి కూడా అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాత భవనం ఉంటే కార్యదర్శి సర్పంచ్ అప్పుడప్పుడు కార్యాలయానికి వచ్చిపోయే వారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆగిన భవన నిర్మాణం పనులను మళ్లీ ప్రారంభించి పూర్తి చేయాలని కోరుతున్నారు.

నిర్మాణ పనులు పూర్తి చేయాలి



ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మంజూరైన రూ.13లక్షలతో ప్రభుత్వ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ ం పనులు అర్ధాంతరంగా నిలిపివేశారు. కాంట్రాక్టర్ పనులు త్వరగా పూర్తిచేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అధికారులు స్పందించి భవన నిర్మాణపనులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలి

- కుర్వ మల్లయ్య, గ్రామస్థుడు

నేడు ఉపాధిహామీ పనులపై బహిరంగ సభ

తాండూరు రూరల్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సోమవారం బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ఏపీవో శారద తెలిపారు. మండలంలో 1.2.2016 నుంచి 30.4.2017 వరకు ఉపాధి హామీ పథకంలో భాగంగా కందకాలు, మట్టి కట్టలు, ఇంకుడు గుంతలు, పశువుల నీటితొట్లు, ఎరువు గుంతలు, మట్టి రోడ్ల నిర్మాణాలకు రూ.6కోట్ల 19లక్షల పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించిన మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభలో ఉపాధి హామీ పథకంలో చెల్లించిన వేతనాలు, పనుల నాణ్యత, మస్టర్ల నిర్వహణ, ఇతర పనులపై సమగ్ర నివేదికను బహిరంగ సభలో వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

ఆటో, జీపు డ్రైవర్లకు డిజిటలైజేషన్ ఐడీ కార్డులు



డ్రైవర్లకు డిజిటలైజేషన్ కార్డులను అందజేస్తున్న ఎస్ఐ షర్ఫోద్దీన్

బషీరాబాద్: మండలంలో ఆటో, జీపు డ్రైవర్లకు ఆదివారం ఎస్ఐ షర్ఫోద్దీన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిజిటలైజేషన్ ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ డిజిటలైజేషన్ కార్డులతో దొంగ ఆటోలు, సమగ్ర వివరాలు లేని ఆటోలను గుర్తించేందుకు వీలుంటుందని ఎస్ఐ చెప్పారు.

ఎక్సైజ్ సీఐ భరత్‌భూషణ్‌కు ఘనసన్మానం

తాండూరు: నాలుగేళ్ల ఎక్సైజ్ సీఐగా పనిచేసిన భరత్‌భూషణ్ ఇటీవల నల్గొండ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐగా బదిలీపై వెళ్లారు. ఆదివారం తాండూరులో ఆయనను ఎక్సైజ్ సిబ్బంది, పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. తాండూరు ఎక్సైజ్ సీఐ తుత్యానాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, జడ్పీటీసీ రవీందర్‌గౌడ్, ఎంపీపీ సాయన్నగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజుగౌడ్, మాజీ ఎంపీపీ రాంలింగారెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐలు సహదేవ్, సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య, యాలాల మండల టీడీపీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండపాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు



తాండూరులో ఏర్పాటు చేసిన గణనాథుడు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ అన్నపూర్ణ



గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు

తాండూరు: మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయకులు నిత్యం ప్రత్యేక పూజలందుకుంటున్నారు. వినాయకచౌక్, నగరేశ్వరవార్డు, గంజ్, మర్రిచెట్టు కూడలి వద్ద సాయిపూర్, అంబేద్కర్‌చౌక్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక మంటపాలను ఏర్పాటు చేశారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో వినాయక మంటపాల వద్ద నెంబర్లను కేటాయిస్తున్నారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ధన్‌గర్‌గల్లీలో ప్రతిష్ఠించిన వినాయకుల వద్ద అన్నదానం నిర్వహించారు. మంగళవారం ఐదో రోజు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రోడ్డు మార్గాలను ఎస్పీ అన్నపూర్ణ పరిశీలించారు. నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లను హిందూ ఉత్సవ కేంద్ర సమితి చేపడుతుంది. ధన్‌గర్ గల్లీలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో డీఎస్పీ రాంచంద్రుడు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజుగౌడ్ టీడీపీ యువజన విభాగం నాయకులు పటేల్ ప్రవీణ్, రుద్రుపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీఎల్‌లో నిమజ్జనం..

తాండూరు రూరల్: మండలంలో ఐసీఎల్ కర్మాగారంలో ప్రతిష్ఠించిన వినాయకున్ని ఆదివారం నిమజ్జనం చేశారు. కర్మాగారం మీపంలోని మైన్స్ విభాగంలో ఉన్న నీటిలో నిమజ్జనం చేశారు. చెంగోల్‌లో కూడా వినాయకున్ని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఐసీఎల్ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ఐ రేణుకరెడ్డి బందోబస్తును ఏర్పాటు చేశారు.

యాలాలలో..

యాలాల: మండలంలోని పలు గ్రామాల్లో గణనాథులు ప్రత్యేక పూజలందుకుంటున్నారు. ఆయా మంటపాల వద్ద యువకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వినాయకులకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వినాయకులను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయనున్నారు.

తీరనున్న దాహం

బషీరాబాద్: మండలంలోని పర్వత్‌పల్లి గ్రామ శివారులో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు పనులు చురుగ్గా సాగుతున్నాయి. కొన్నేళ్లుగా ఇక్కడి ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ప్రాంతం ఎత్తైన ప్రదేశం కావడంతో బోర్లు పడక, చెరువులు కుంటలు లేక తీవ్ర నీటి సమస్య ఉంది. చేతిపంపులున్నా నీరు అంతంత మాత్రంగా ఉండటంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. ప్రస్తుతం మిషన్ భగీరథ పథకం కింద 30లక్షల మీటర్ల సామర్థ్యం గల హైలెవల్ ట్యాంకును నిర్మిస్తున్నారు. నీటి సరఫరా పైపు పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. మిషన్ భగీరథ అధికారులు కూడా లక్ష్యానికి ముందుగానే ట్యాంకు నిర్మాణం పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిన్నారు. ఏదేమైనా మిషన్ భగీరథ ట్యాంకులోకి నీరు చేరితేనే తమ కష్టాలు తీరుతాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణం

యువత రాజకీయాల్లోకి రావాలి

పెద్దేముల్: యువకులు రాజకీయాల్లోకి రావాలని యంగ్‌లీడర్స్ అధ్యక్షులు రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గాజీపూర్‌లో ఆదివారం యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లక్షమందికి వారి బ్లడ్‌గ్రూపు గుర్తించి వారికి కార్డులు అందజేయాలనే లక్ష్యంతో క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎవరికైనా రక్తం అవసరమై అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వారికి వెంటనే రక్తం అందించే ఏర్పాటు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆనందలక్ష్మి, యంగ్‌లీడర్స్ నాయకులు మురళి, విజయ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చారి, సంగమేశ్వర్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి నీటి కష్టాలు



నీటిని నిల్వ చేసేందుకు జేసీబీతో నీటికి అడ్డుకట్ట వేస్తున్న దృశ్యం

యాలాల: మండల పరిధిలోని కోకట్ కాగ్నా నదిలో వినాయకుల నిమజ్జనానికి నీటి నిల్వ ఉంచేందుకు అధికారులు ప్రయత్నాలు చేపట్టారు. ప్రతి ఏటా తాండూరులో ప్రతిష్ఠించిన వినాయకులను కోకట్ కాగ్నానదిలో నిమజ్జనం చేస్తారు. ఈ సారి వర్షాలు సక్రమంగా కురియకపోవడం, కాగ్నాలో కొద్దిపాటి నీరు మాత్రమే ఉండటంతో వినాయకుల నిమజ్జనం కోసం నీటి కష్టాలు ఎదురయ్యాయి. దీంతో సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కోకట్ కాగ్నా వాగులో వినాయకులు నీటిలో మునిగే వరకు నీటిని నిల్వ చేయాలనే ఉద్దేశంతో ఆదివారం వాగులో జేసీబీలతో పనులు ప్రారంభించారు. ఇసుకను సంచులలో నింపి నీటికి అడ్డంగా వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం కూడా అధికారులు ఇదే మాదిరిగా పనులు చేపట్టారు. ఈ సారి కూడా పెద్ద ఎత్తున పనులు చేపట్టేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

సీపీఎస్ రద్దుకు మరో ఉద్యమం

- 31న జిల్లాలో భారీగా బైక్‌ర్యాలీలు
- సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం
- కలెక్టరేట్ ముట్టడి, నల్లబ్యాడ్జీలతో నిరసన

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు మరో ఉద్యమానికి సిద్ధమయ్యాయి. కంట్రిబ్యూటరీ(సీపీఎస్) పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ (ఓపీఎస్) పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ... ఈనెల 31న జిల్లాలో భారీగా బైక్ ర్యాలీతో ప్రభుత్వానికి నిరసన తెలియజేయనున్నారు. అదే విధంగా సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్ వద్ద సామూహిక ధర్నాలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈనెల 8, 9తేదీల్లో జిల్లాలోని మండల కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు విజయవంతంగా నిర్వహించారు. వచ్చేనెల ఒకటో తేదీన నిర్వహిస్తూ ఆందోళన కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా సెలవు పెట్టుకుని పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. దీనికి సంబంధించి ఉపాధ్యాయ సంఘాలు సమావేశాలను నిర్వహించి ఉపాధ్యాయులను సమాయత్తం చేశారు. సీపీఎస్ రద్దుకై చేస్తున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నేతలు పిలుపునిచ్చారు.

మూడు దశాబ్దాలపాటు రెక్కలు ముక్కలు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ చేస్తే... గ్రాట్యుటీ, పీఎఫ్ వచ్చేది. అలాగే ఇతర ప్రయోజనాలు దక్కేవి. దాంతో ఉద్యోగ, ఉపాధ్యాయ శేష జీవితం చీకూ చింత లేకుండా గడిచిపోయేది. పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఆందోళన చెందాల్సిన పడాల్సినపని ఉండేది కాదు. దురదృష్టవశాత్తు ఉద్యోగి ఒక వేళ మధ్యలోనే చనిపోయినా డెత్ గ్రాట్యుటీ/రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూపంలో డబ్బులు అందేవి. దాంతో ఆ కుటుంబాలకు గతంలో ఓ భరోసా ఉండేది.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆ భద్రత కరువైంది. అందుకేవారు కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రాట్యుటీని మళ్లీ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పింఛను విధానం) ప్రకారం సర్వీసు మొత్తం ఉద్యోగుల నుంచి మినహాయించుకున్న దానికి, ప్రభుత్వ వాటాను జతకలిపి, ఆ మొత్తం నుంచి కేవలం 60శాతం మాత్రమే ఉద్యోగులకు తిరిగి ఇస్తారు. అందులోనూ మళ్లీ 30శాతం మేరకు పన్ను కింద మినహాయించుకుంటారు. మిగిలిన 40శాతాన్ని షేర్ మార్కెట్‌లో ప్రభుత్వమే పెట్టుబడులుగా పెడుతుంది. సదరు ఉద్యోగికి 70 సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాతే చెల్లిస్తారు. ఆలోగా మరణిస్తే... ఉద్యోగి కుటుంబానికి అందుతుంది. సీపీఎస్ పథకం ప్రకారం.. రిటైరయ్యే/మృతిచెందిన నాటికి జమ కూడిన మొత్తంలో 40శాతం ఆయా కుటుంబాలకు అందాల్సి ఉంటుంది. కానీ పథకం ప్రారంభమై 13 ఏళ్లు గడిచినా, మార్గదర్శకాలు ఇప్పటివరకూ రూపుదిద్దుకోలేదు.



సీపీఎస్ రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు(ఫైల్)

తెలంగాణలో 1.20 లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్‌లో ఉన్నారు. గత పదేళ్లలో వీరిలో వెయ్యి మంది పదవీ విరమణ (పర్మినెంట్ అయిన కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు) చేశారు. మరో 200 మంది మృతి చెందారు. వీరిలో ఏ ఒక్కరి కుటుంబానికి ఇంతవరకూ కనీసం ఒక్క రూపాయి కూడా అందలేదు. వీరికి పింఛను రావడం లేదు. గ్రాట్యుటీ లేదు. కాగా కొత్తగా వచ్చిన సీపీఎస్‌ను రద్దు చేయాలని, పాత పింఛను విధానాన్నే పునరుద్ధరించాలనే డిమాండ్‌తో గత కొన్నేళ్లుగా ఉద్యోగులు ఉద్యమిస్తు వచ్చారు. అయితే సీపీఎస్ అమల్లో ఉన్నా.. రిటైర్మెంట్, డెత్ గ్రాట్యుటీలను కూడా మంజూరుచేయాలని హర్యానా ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. గతంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ప్రయోజనాన్ని కల్పించింది. దీంతో సీపీఎస్‌ను రద్దు చేయాలన్న ఆందోళనను కొనసాగిస్తూనే, అప్పటివరకూ ఢిల్లీ, హర్యానా తరహాలో తమకు కూడా రిటైర్మెంట్/డెత్ గ్రాట్యుటీని చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీనికోసం తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఉద్యోగుల సంఘం గత ఏడాది ఆగస్టు 26న వినతి పత్రం అందజేసింది. దాంతో ఎట్టకేలకు ఫైలు కదిలినా.. ఇప్పటి వరకు అడుగు ముందుకు పడలేదు. సీఎస్ నుంచి ఆర్థిక శాఖకు, అక్కడ నుంచి ట్రెజరీ శాఖకు, మళ్లీ అక్కడ నుంచి వెనక్కు వెళ్లడమే తప్ప ఫలితం లేదు. ఉద్యోగ నేతలు ఎప్పుడు అడిగినా ఫైలు సర్క్యులేషన్‌లో ఉంది కదా అన్న సమాధానమే వస్తోంది. తప్ప ఫలితం కనిపించడం లేదని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి.

సీపీఎస్ విధానంలోని లోపాలు

ఇప్పుడున్న పీఆర్సీ ప్రకారం గ్రాట్యుటీ రూ.12 లక్షలు వచ్చే అవకాశాలు లేవు. అలాగే. భవిష్యత్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్ అయ్యే సమయానికి ఆ గ్రాట్యుటీ రూ.30 లక్షలు ఉన్న ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా మనం 30నుంచి 35సంవత్సరాలు సర్వీస్ చేసి రిటైర్మెంట్ అయ్యాక అండగా, ఆసరాగా ఉండాల్సిన పెన్షన్ కనీసం ఎంత వస్తుందో కూడా ఎవరూ చెప్పలేని పరిస్థితి. అదే ఒక పాత పెన్షన్ ఉద్యోగి రిటైర్ అయితే చివరి మూల వేతనంలో 50శాతం (రిటైర్మెంట్ అయ్యేనాటికి వారి మూల వేతనం రూ.50 వేలు ఉంటే రూ.25 వేలు) పెన్షన్‌గా పొందుతాడు. ఉదాహరణకు ఇప్పుడు 2008 డీఎస్సీ వారి మూల వేతనం రూ.26,600 అనుకుంటే రిటైర్మెంట్ నాటికి వారి మూల వేతనం రూ.80 వేలు అనుకుంటే రూ.40వేలు పెన్షన్ రావాలి. కానీ మన కాంట్రిబ్యూషన్‌ను తీసుకెళ్లి షేర్ మార్కెట్లో పెట్టడం వల్ల కనీసం పెన్షన్ ఎంత వస్తుందో చెప్పలేని స్థితి. ఒక ప్రజాప్రతినిధిగా గెలిచిన వ్యక్తి పెన్షన్‌కు అర్హులు కానీ మనకు అర్హత లేదు. ఫ్యామిలీ పెన్షన్‌కి కూడా అవకాశం లేదు. ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే అతని సీపీఎస్ అకౌంట్లో జమ అయిన అమౌంట్ తిరిగి వచ్చే అవకాశం లేదు. రిటైర్మెంట్ కాగానే మనకు పెన్షన్ రాదు. 58 సంవత్సరాల వయస్సు నుంచి పెన్షన్ మొదలవుతుంది. అది కూడా 70 సంవత్సరాల వయస్సు వచ్చేవరకే, ఆ వయస్సు తర్వాత మన అకౌంట్లో ఎంత ఉంటే అంత అమౌంట్‌ని మనం బతికి ఉన్నట్లు సర్టిఫికెట్ సమర్పిస్తే ఇచ్చి రద్దు చేస్తారు. అంటే మొత్తంగా పెన్షన్ పొందేది 10 సంవత్సరాలే..

సీపీఎస్ ఉద్యోగి తెలుసుకోవాల్సిన జీవోలు..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పెన్షన్ 1-1-2004 నుంచి కాగా, దానికి అనుగుణంగా 1-9-2004 నుంచి మన రాష్ట్ర ప్రభుత్వం జీవో 3 విడుదల చేయటం ద్వారా ఉద్యోగులకు సీపీఎస్ విధానం అనే ఉరితాడును తయారుచేసింది. 3 జీవోను తిబుల్ బెనిఫిట్‌స్కీం అంటారు.

జీవో ఎంఎస్ నెంబర్ 653 ఫైనాన్స్ పెన్షన్-1 : ఇది 22-09-2004 అసెంబ్లీలో తీర్మాణం జరిగింది. దీని ప్రాప్తికి 1-9-2004 తర్వాత ఉద్యోగంలో చేరినవారికి రివైజ్డ్ పెన్షన్ రూల్స్-1980 వర్తించవు. ఈ జీవో కారణంగా గ్రాడ్యుటీ, కమ్యూటేషన్‌ను కోల్పోతారు.

జీవోఎంఎస్ నెంబర్ 654 : 22-09-2004న తీర్మాణం జరిగింది. ఈ జీవో ప్రకారం కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగంలో చేరిన వారందరికి జీపీఎఫ్ రూల్స్-1935 వర్తించవు. పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ రాదు.

జీవో ఎంఎస్ నెంబర్ 654 : ఇది కూడా 22-9-2004న అసెంబ్లీలో ఆమోదించారు. ఈ జీవో ప్రాప్తికి ఈ పథకంలో ఉద్యోగి సీపీఎస్ చందా నెలనెలా తమ జీతం నుంచి రికవరీ చేయబడుతుంది. చందా బేసిక్ డీఏ మీద పది శాతంగా నిర్ణయించారు. ఉద్యోగుల చందాకు సమానంగా ప్రభుత్వం తన వాటాను జమ చేస్తుది. ఈ రెండు మొత్తాలు న్యూపెన్షన్ స్కీం ట్రస్టుకు జమ చేస్తారు. వీరు తిరిగి ఫండ్ మేనేజర్ల (ఎస్బీఐ 34శాతం, యూటీఐ-32శాతం, ఎల్ఐసీ-34శాతం) ద్వారా వివిధ పెన్షన్ పథకాల్లో పెట్టుబడులు పెడతారు. అలా వచ్చిన మొత్తంలో ఉద్యోగి పదవీ విరమణ పొందేనాటికి జమ అయిన మొత్తంలో 60శాతం ఉద్యోగికి చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం యాన్యుటీ షేర్‌లో పెట్టుడి పెట్టాల్సి ఉంటుంది. ఈ పెట్టుబడి నుంచి వచ్చే ఆదాయం ఆధారంగా ఉద్యోగి/అతని కుటుంబ సభ్యులకు పదవీ విరమణ పొందిన తర్వాత ఎంత మొత్తం వస్తుందో, ఎంత పెన్షన్ వస్తుందో ఖచ్చితంగా తెలియదు. ఈ జీవో పర్యవసానంగా ఉద్యోగి తన పదవీ విరమణ పొందిన తర్వాత సామాజిక, ఆర్థిక భద్రతను కోల్పోతాడు.

గ్రాడ్యూటీ : 2015 డిసెంబర్ 2న సదరు ఉద్యోగి ఏదైనా ప్రభుత్వ సంస్థగానీ, ప్రైవేట్ సంస్థలోగాని పనిచేస్తున్నప్పుడు, సదరు ఉద్యోగి ఆ సంస్థలో 240 రోజుల ఉద్యోగం చేస్తే అతను గ్రాడ్యుటీకి అర్హుడు. అంతేకాకుండా గ్రాట్యూటీ అతని హక్కుగా పేర్కొనటం జరిగింది.

పింఛన్ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.వి. చంద్రచూడ్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ ధర్మాసనం డిసెంబర్ 17, 1982ఇచ్చిన సుప్రసిద్ధ చారిత్రాత్మక తీర్పులో వృద్ధాప్యంలో భద్రత కల్పించడం, ప్రభుత్వ బాధ్యతగా గుర్తించబడింది. పెన్షన్ గతంలో ఉద్యోగి చేసిన సర్వీసుకు బహుమానంగానే గాక వృద్ధాప్యంలో ఉద్యోగి అనాథగా మారకుండా సహాయపడేందుకు ఉద్దేశించబడింది.

ప్రాణం పోసుకున్న మెట్ట పంటలు


గణనీయంగా పెరిగిన సాగు

ఇబ్రహీంపట్నం : వరుస కరువుతో ఏటేటా పంటలు ఎండి దిగుబడులు తగ్గి తీవ్ర నష్టాలను చవి చూసిన ఇబ్రహీంపట్నం డివిజన్ రైతులు ఈ ఖరీఫ్ పంటలపై గంపెడాశలు పెట్టుకున్నారు. పెద్ద వర్షాలు కురువక చెరువులు కుంటల్లోకి నీరు రాకపోయినా అడపాదడపా కురుస్తున్న ఓ మోస్తరు, తేలికపాటి వర్షాలతో మెట్టలో పంట చేలు ఆశాజనకంగా ఉన్నాయి. జొన్న, మొక్కజొన్న పంటలు పాలు పోసుకునే దశలో ఉన్నాయి. ఆముదం చేలు కూడా పూత దశలో ఉండగా వరి చేలు పిలకల దశలో ఉన్నాయి. పత్తిచేలు కూడా ఏపుగా పెరుగుతున్నాయి. మరో 15, 20 రోజుల్లో జొన్న, మొక్కజొన్న పంటలు కోతకు వస్తాయి. కాగా మరో వారంలో వర్షం కురిసినా ఈ పంటలు ఇంటికి చేరుతాయి. ఏనాడూ లేనిది ఈ ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. ప్రధాన పంటలైన పత్తి 41,454 ఎకరాలు, వరి 9,322 ఎకరాలు, జొన్న 3,956 ఎకరాలు, మొక్కజొన్న 7,367, ఆముదం 2,898 ఎకరాల్లో సాగైంది. డివిజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 85 వేల ఎకరాలు కాగా మొత్తం పంటల సాగు 79,894 ఎకరాలుగా ఉంది. సాగు విస్తీర్ణం పెరగడానికి కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పంటల పెట్టుబడి పథకం కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. వచ్చే ఏడాది నుంచి ఈ పథకం అమలు కానున్నందున ఇప్పటినుంచే సాగుపై రైతులు దృష్టిసారించారు. చాలా కాలంగా బీడుగా ఉన్న భూములను ఈసారి సాగులోకి తెచ్చారు. ఈ డివిజన్‌లో మాడ్గుల మండలంలో పత్తి పంట సాగు గణనీయంగా అంటే 32,412 ఎకరాలు సాగు చేశారు. ఇక్కడ పత్తినే ప్రధాన పంటగా వేస్తున్నారు. ఇతర పంటలు, కూరగాయల సాగు పది శాతానికి మించలేదు.



ఇబ్రహీంపట్నంలో ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట

ఆయకట్టు మాత్రం తడువ లేదు..



ప్రభుత్వం కూడా రైతాంగానికి ప్రోత్సాహం ఇస్తున్నందున పంటల సాగు కూడా పెరిగింది. బోరు బావుల కింద వరి, కూరగాయల పంటలు సాగు చేశారు. కాగా వర్షాలకు పత్తి, మొక్కజొక్క, వరిలో తెగుళ్లు సోకుతున్నాయి. చెరువుల్లోకి నీరు రానందున ఆయకట్టు బీడుగా ఉంది.

-ఖాజామియా, రైతు ఇబ్రహీంపట్నం

పంటల సాగుపై రైతుల ఆసక్తి..



ఈసారి వర్షాలు బాగానే కురుస్తున్నందున మెట్టలో పంటలు బాగానే ఉన్నాయి. రైతులు కూడా ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. కాగా చీడ పీడలపట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సలహా చేస్తున్నం. ఈ ప్రాంతంలో పెద్ద వర్షాలు లేకపోయినా మెట్ట పంటలకు మంచి ఉపయోగంగా ఉంది.

- వై.శ్రావణ్‌కుమార్, ఏఈవో ఇబ్రహీంపట్నం

లక్ష్యం దిశగా పయనం



జస్టిస్ చంద్రకుమార్‌తో సదావెంకట్ రెడ్డి (ఫైల్)


- పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత
- సామాజిక స్పృహతోనే ప్రజలతో మమేకం
- రాచకొండ కీర్తికి అఖండ జ్యోతి
- బడి గుడి సంస్కార కేంద్రాలుగా 'సమాజ నిర్మాణం'
- అక్షర యజ్ఞానికి శ్రీకారం చుడుతున్న సదా వెంకటరెడ్డి

అతను సాధారణ మధ్య తరగతి రైతు కుటుంబంలో నుంచి వచ్చిన యువకుడు. బాగా చదివి తనకంటూ సమాజంలో ఓ గుర్తింపు తెచ్చుకోవాలని సగటు మనిషి లాగే తాను తపించాడు. అందుకు గాను కష్టపడి ఉన్నత చదువులు చదివాడు. చదివిన చదువులకు మంచి ఉద్యోగం పొందే అవకాశాలు తలుపు తట్టాయి. కానీ తనవంతుగా సమాజానికి ఏదైనా చేయాలనే తపనతో జ్ఞానసరస్వతీ ఫౌండేషన్ స్థాపించాడు. లక్ష్యం దిశగా సదా వెంకటరెడ్డి ముందుకు సాగుతున్న పదేండ్ల పయనంపై ప్రత్యేక కథనం..

- యాచారం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలలో దాగి ఉన్న నిగూడ ప్రతిభను వెలికితీసి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్ది సమాజానికి అందించి వారిలో దాగి ఉన్న ప్రతిభను లోకానికి చాటాలని ఉన్నత ఆశయంతో నిరంతరం శ్రమిస్తున్నా సదావెంకటరెడ్డి జీవనయానం ఆయన మాటల్లోనే.. మాది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నందివనపర్తి గ్రామం. మాది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు వన్నవాడ శారదమ్మ, రఘుపతి రెడ్డిల ముగ్గురు సంతానంలో నేను మొదటి వాడిని మిగతా ఇరువురు తమ్ముళ్ల ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారు. నా విద్యాభ్యాసం పదవ తరగతి వరకు స్థానిక పాఠశాలలోనే జరిగింది. ఇంటర్, డిగ్రీ నగరంలో జరిగింది. అనంతరం లా పూర్తి చేసిన అనంతరం జర్నలిజంలో డిప్లమా పూర్తి చేశా... లా పూర్తి చేయగా రెండు చేతుల నిండా డబ్బు సంపాదించే అవకాశముందని ఎవరైనా కాదనలేని విషయం. కాని నాకు డబ్బు సంపాదనకంటే పేదరికం కారణంగా విద్యార్థులు తమ ప్రతిభను కోల్పోకూడదని అలాంటి వాళ్లకు అండగా ఉండాలన్నదే ఆశయంగా పెట్టుకొని సాగుతున్నా.


లక్ష్యం క్యాంప్‌లో మాట్లాడుతున్న జేడీ లక్ష్మీ నారాయణ (ఫైల్)


పెద్ద చెరువుకు గంగా హారతి (ఫైల్)

స్ఫూర్తి కేంద్రంగా దేవాలయం

నా దృష్టిలో దేవాలయం అనేది మతానికి సంబంధించిన విషయం కాదు. అది ముమ్మాటికి శక్తి కేంద్రంగా నేను భావిస్తా. అందులో భాగంగానే 2006లో జ్ఞాన సరస్వతీ సేవాసమితి స్థాపించి మా ఊర్లో దాతల సహాయంతో శ్రీఆంజనేయ స్వామి, సరస్వతీమాత దేవాలయాల నిర్మాణం చేయడం జరిగింది. విగ్రహం, అమ్మవారి ఆభరణలు అన్నింటికి కేవలం పాఠశాలల విద్యార్థుల సహాయంతోనే చేశాం. విద్యార్థుల వికాసం కోసం వారి భాగసామ్యంతోనే నిర్మించ బడ్డ జ్ఞాన సరస్వతీ దేవాలయంలో ప్రతి ఏటా వందలాది మంది చిన్నారులకు శ్రీవిద్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా ఉచితంగా అక్షరాభ్యాసం చేయించడం జరుగుతుంది.

భావితరాలకు 'సంస్కారం'

భారతీయ సంస్కృతి లో 15 ఏళ్లలోపు బాలబాలికలకు అందించే సంస్కారమే వారు ఉన్నతంగా ఎదగడానికి ఉపయోగ పడుతుంది.అలాంటి సంస్కారం పిల్లలకు అందించడానికి గుడిని స్ఫూర్తి కేంద్రంగా భావిస్తున్నాం. పిల్లలకు ఉత్తమ సంస్కారం అందించే ప్రయత్నాలు జేస్తూ అమ్మఒడి బడి గుడి నినాదంతో సంస్కార వంతమైన సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగుతున్నా.

పల్లె ఆణిముత్యాలకు పదును

ప్రభుత్వం బడుల్లో చదివే నిరుపేద విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించిస్తూ వారిని పల్లె పిల్లలు ఆణిముత్యాలుగా సమాజానికి పరిచయం చేయాలన్నదే నా ప్రధాన ఆశయం... తల్లిదండ్రుల పేదరికం, నిరక్షరాస్యత కారణంగానే వారిలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి రావడం లేదు. ఇలాంటి విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. చదువుతో పాటు వారిలో దాగి ఉన్న అనేక ఇతర అంశాలైన యోగాసనాలు, వ్యాస రచన, ఉపన్యాసం, పాటలు, చిత్రలేఖనం, వేదగణితం, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నాం. ముఖ్యంగా వారిలో అలుముకున్న భయం పొగ్గడం కోసం చర్చాగోష్ఠులు, ఉపన్యాసపోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిని చైతన్య పరుస్తుండటంతో పల్లె ఆణి ముత్యాలుగా రాణిస్తున్నారు.

లక్ష్యం దిశగా పదేండ్లు

ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ముందు చదువుకోవడానికి అనువైన వాతావరణం కల్పించే దిశగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి ఏటా 450 మంది విద్యార్థులకు ముందుగా పోటీ పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసి 40 రోజుల పాటు లక్ష్యం శిబిరం పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. వారికి ఉచిత భోజనం స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటి వరకు 3500 మందికి లక్ష్యం క్యాంపు ద్వారా శిక్షణ ఇప్పించగా వారిలో నుండి అధిక సంఖ్యలో ప్రతిష్ఠాత్మకమైన ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడం నాకు ఎంతో తృప్తినిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని సమాజానికి అందించాలన్నదే నా ముందున్న లక్ష్యం.

ప్రతిభ పురస్కారం

సర్కారు బడుల్లో చదివి పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభపుర స్కారాలం దిస్తున్నాం. అత్యధిక మార్కులు సంపాదించిన పల్లెపిల్లలను ఆత్మీయ ప్రతిభాపురస్కారాలతో ప్రతి ఏడాది సన్మానిస్తున్నాం. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులను సంస్కారవంతులుగా సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కోసం నిరంతరం శ్రమిస్తున్న. 15 ఏళ్లలోపు పిల్లల్లో సంస్కారం నేర్పితే ముందుందు వారు జీవితంలో ఎన్ని అవాంతరాలు వచ్చినా ధైర్యంగా నిలబడి కష్టాలను తీర్చుకోవడంతో పాటు తోటి వ్యక్తికి సాయపడేలా చిన్నారులను చైతన్యం చేయడం కోసం శ్రమిస్తున్నాం.

సాయం చేసే చేతుల కోసం వారధి

సాయం కావాల్సిన వారికి సాయం చేసే చేతులను అనుసంధానం చేయడం కోసమే వారధి కార్యక్రమాన్ని తీసుకుంటున్నాం. ఇందులో విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలు బాలికలకు సైకిళ్లు అవసరమైన చోట గ్రంథాలయాలు ఏర్పాటు చేయడంకోసం దాతల సహాయ సహకారం తీసుకోవడం జరుగుతుంది. జ్ఞాన సరస్వతి సేవా సమితి విజయం వెనుక దాతల సహకారం మాత్రం మరువలేనిది. ఉన్నత ఆశయంతో ముందుకు సాగుతుంటే ఎందరో ఆత్మీయులు తమవంతుగా సహకారాలు అందిస్తూ చేయుతనిస్తున్నారు. ఈ సంస్థ విజయం వెనుకా ముందు కూడా వారే ఉన్నారన్నది నిజం.

రాచకొండ కీర్తికి అఖండ జ్యోతి

వందల సంవత్సరాల క్రితం ఎంతో వైభవోపేతంగా వెలిగి యావత్ తెలంగాణకే తలమానికంగా ఉన్న రాచకొండ ఏండ్ల తరబడి పాలకుల నిరాధరణకు గురవుతుంది. నాటి స్ఫూర్తి వంతమైన రాచకొండ వైభవాన్ని భావితరాలకు అందించాలనే సత్ సంకల్పంతో ప్రతి ఏటా వీరపట్నం అఖండ పేరుతో ఇబ్రహీంపట్నం పెద్దచెరువుకు గంగా హారతి ఇచ్చి అఖండ జ్యోతిని రాచకొండ వరకు తీసుకెళ్లడం ప్రతి సంవత్సరం చేస్తూనే ఉన్నాం. తెలంగాణలో తొలి బోనం గోల్కొండ నుండి తీస్తున్నట్లుగానే అంతకంటే పురాతనమైన వీర చరిత్ర కల్గిన రాచకొండ రాజుల ఆరాధ్య దైవం సరలమ్మకు తొలిబోనం అందేలా ప్రయత్నాలు చేస్తున్నాం.

భావి తరాలకు ఆధారం మొక్క

పర్యావరణ పరిరక్షణలో చెట్లకున్న ప్రాధాన్యత గుర్తు చేస్తూ భావితరాలకు బాటలు వేయాలనే సత్ సంకల్పంతో విద్యార్థి దశనుండే సామాజిక స్ఫూర్తి కల్గించే దిశగా పని చేస్తున్నాం. ఇప్పటి వరకు వివిధ పాఠశాలలో రెండువేలకు పైగా చెట్టు నాటడమే కాకుండా వాటికి ట్రీగార్డుతో రక్షణ కల్పించి ప్రతి మొక్కను బతి కించగలిగాం. విద్యార్థులకు అవసర మైనటువంటి పంచవటి పేరుతో ఉన్నట్లు వంటి వేప, ఉసిరి, రావి, జమ్మీ, ఏకబిల్వ వృక్షాలను ప్రత్యేకంగా నాటుతున్నాం.

విద్యార్థుల వికాసం కోసం..

విద్యార్థులకు మూడొందల అరవై రోజుల పాటు నిరంతర అక్షర యజ్ఞం జరిగేలా ప్రయత్నాలు ముమ్మరం చేశాం. అందుకు గాను వినోభా డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి సహకారంతో ఐదెకరాల స్థలంలో సాధన కుటీర్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే నిరంతర యజ్ఞం ప్రారంభం కానుంది.

చదువుతోనే పేదరికం నిర్మూలన

కేవలం సమాజంలో నిరక్షరాస్యత కారణంగానే పేదరికంతో జనం బాధపడుతున్నారు. తమ కష్టాలు తీర్చుకోవడం కోసం పొద్దన్నక రాత్రనక శ్రమించినా జనం పేదరికంలో మగ్గుతున్నారు. అదే పేద పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే వారు ఏదో ఒక చోట ఉద్యోగం సద్యోగం చేసి కాలంగడుపుతారు. నాలుగు పైసలు సంపాదించి పేదరికం నుంచి బయటకొస్తారన్నదే నా భావన.



ప్రతిభా పురస్కారాలలో మాట్లాడుతున్న అప్పటి కలెక్టర్ వాణీశ్రీ (ఫైల్)

దిగొచ్చిన 'ఆపిల్'





ఆమనగల్లు : పోషకాల పండుగా ప్రసిద్ధిగాంచిన ఆపిల్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి వస్తున్నాయి. గత నెలలో 30 నుంచి 40 రూపాయలు ధర పలికిన ఆపిల్స్ నేడు సైజు, రకాన్ని బట్టి మార్కెట్లో రూ. 10 నుంచి 15వరకు లభిస్తున్నాయి. అందుబాటులో ఉన్న ఆపిల్ ధరలు పేద, మధ్య తరగతి ప్రజలకు, రోగస్థులకు ఆనందాన్ని కలిగిస్తున్నది. ఆమనగల్లు పట్టణంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి, ఆమనగల్లు-మాడ్గుల రహదారిలో పదిరోజులుగా ఆపిల్స్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్థానిక వ్యాపారులు హైదరాబాద్ మార్కెట్ నుంచి ఆపిల్ పండ్లను హోల్‌సెల్‌గా కొనుగోలు చేసి తీసుకు వస్తున్నారు. రవాణా ఖర్చు, కూలీ గిట్టుబాటు చూసుకొని వాటిని విక్రయిస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆపిల్ విక్రయాలతో వందలాది మంది మహిళలు జీవనోపాధి పొందుతున్నారు. ప్రధాన రహదారిపై ఆయా విక్రయాలు ప్రముఖ ఫ్రూట్ మార్కెట్లుగా తలపిస్తున్నాయి. ధర తగ్గడంతో వాటి విక్రయాలు ఊపందుకున్నాయి. ఆమనగల్లు పట్టణం ఏళ్ల కాలం నుంచి పండ్ల విక్రయానికి ప్రసిద్ధి అని చెప్పుకోవచ్చు. ఇక్కడ చాలామంది మహిళా వ్యాపారులు పండ్ల విక్రయాలతో కుటుంబ పోషణకు ఆసరాగా నిలుస్తున్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔరా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!



'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోషపడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.



- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్


1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన YOUTHFUL ENTERTAINER

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00 6.45,10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM
PVR 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

Cinemas AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis KUKATPALLY 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis ATTAPUR 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI SECUNDERABAD 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
ASIAN LAKSHMI CINEPRIDE మూసాపేట్ - 2.15,6.00,9.45
ASIAN 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30
ASIAN SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
SVC ప్రతిమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INDRA CINEMAS రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 రామకృష్ణ 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎంబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర

సితార ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్

శ్రీరామ - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా

రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్

సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి

మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ

కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్
KFC



PRASADS	ఎ/సి - 1.15,4.15,10.45
PVR	ఎ/సి - 1.35,7.20,10.20
PVR	బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR	- పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR	10.30,2.20,4.30,7.35,10.45
INOX	ఎ/సి - 2.00,4.35,10.15
INOX	ఎ/సి - కాచిగూడ 1.55,8.10
Cinemas AMEERPET	అమీర్‌పేట్ - 1.40,7.40
Cinemas SHAMEERPET	ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis	కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis	ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis	ఎ/సి - 1.30,10.20
Cine Planet	కొంపల్లి 10.50,7.00,10.20
	దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN	ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN	- కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN	- అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA	రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX BVK	ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN	శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN	ఎ/సి - నిజామాబాద్
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
	ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కెజెఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS	ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45		ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR	మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN	ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR	ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35		లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR	ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN	- కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR	10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN	ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX	బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN RADHIKA	రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX	కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN	గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinemas AMEERPET	ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	Cinetown	సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
Cinemas SHAMEERPET	ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN	షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis	11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN	- హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis	11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN	- నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis	11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI	ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45		ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet	సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM		
	దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30		

MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC మహాలక్ష్మీ 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మరిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



అంజలి - సికింద్రాబాద్

PVR	- కూకట్‌పల్లి	Cinépolis	- కూకట్‌పల్లి
Cinemas AMEERPET	- అమీర్‌పేట్	Cine Planet	- కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మరిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35


లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	రంగ ఎ/సి - కోదాడ
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	**ఆదిలాబాద్**
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	మహేశ్వరి - ఆదిలాబాద్
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	శ్రీనివాస - మంచిర్యాల
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	నారాయణ ఎ/సి - నిర్మల్
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	**మెదక్**
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	సీతారామ ఎ/సి- సిద్దిపేట
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	మోహన్ -జహీరాబాద్
		తిరుమల - సూర్యాపేట్	**రంగారెడ్డి**
		వసుంధర - భువనగిరి	లక్ష్మి ఎ/సి - తాండూర్
			భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK

నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 11.00,2.30,9.30	Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మీ ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinemas ఎ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
Cinemas ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

అమాత్యుని హామీలు నీటి మూటలేనా?

- చేవెళ్ల, శంషాబాద్‌లో బస్ డిపో ఏమైంది..?
- విస్తరణకు నోచుకోని షాద్‌నగర్ బస్‌స్టేషన్
- చాలీ చాలని బస్సులు... ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాలో ఆర్టీసీ డిపోల నిర్మాణాలు, బస్‌స్టేషన్ల ఆధునీకరణ, విస్తరణ పనులు అడుగు ముందుకు పడలేదు. రోజు రోజుకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసి యాజమాన్యం సరైన సదుపాయాలు కల్పించలేక పోతుంది. చేవెళ్ల, శంషాబాద్ పట్టణంలో బస్‌డిపోల నిర్మాణాలు కలగా మిగిలిపోయాయి. ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు. కానీ బస్ డిపోలు ఏర్పాటు విషయం కలగానే మిగిలింది. షాద్‌నగర్ బస్టేషన్ విస్తరణకు నోచుకోవటం లేదు. కడ్తాల, మాడ్గుల, తలకొండ పల్లిలో బస్టేషన్లు ఏర్పాటు కాలేవు. శంషాబాద్, చేవెళ్ల బస్టేషన్‌లు విస్తరణకు నోచుకోలేదు.

చేవెళ్ల బస్‌డిపో నిర్మాణంపై రాష్ట్ర రవాణ శాఖ మంత్రి డాక్టర్ పి. మహేందర్‌రెడ్డి ఇచ్చిన హామీ నీటి మూటలుగానే మిగిలి పోయాయి. ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ మంత్రి సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బస్‌డిపో నిర్మాణం కోసం ఇచ్చిన హామీలు నెరవేరలేవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ బాటలో భాగంగా చేవెళ్లకు వచ్చిన నాటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి 2012 డిసెంబర్ 5 తేదీనా చేవెళ్ల బస్‌డిపో ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. బస్‌డిపో నిర్మాణం కోసం రూ. 4.50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. డిపో ఏర్పాటు కోసం ఆర్టీసీ అధికారులకు 8-14 ఎకరాల భూమి అప్పగించగా.. ఆ స్థలంలో హద్దురాళ్లు పాతారు. ప్రస్తుతం హద్దురాళ్లు కూడ కింద పడిపోయాయి. బస్‌డిపో ఏర్పాటుకోసం షాబాద్ చౌరస్తాలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, అధికారులు స్థలాన్ని పరిశీలించారు. స్థలాల ఎంపికలో రాజకీయ రంగు పులుముకోవటంతో.. బస్‌డిపో ఏర్పాటు జరగలేదు.

సమస్యల వలయంలో చేవెళ్ల బస్‌స్టేషన్...

చేవెళ్ల ఆర్టీసీ బస్టేషన్ సమస్యల వలయంలో చిక్కుకుంది. పలు సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. కంపు వెదజల్లుతుంది. ఎక్కడ చూసినా చెత్తాచెదారం కనిపిస్తుంది. కనీసం బస్టేషన్‌లో తాగేందుకు గుక్కెడు మంచ నీరైనా లభించటం లేదు. ఉన్న మూడు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారాయి. బస్టేషన్‌లో ప్రయాణీకులు కూర్చునేందుకు కుర్చీలు లేవు. ప్యాన్లు, లైట్లు కూడాలేవు.

పెరిగిన రద్దీ.. సరిపోని బస్‌స్టేషన్..

30 ఏళ్ల క్రితం నిర్మించిన బస్టేషన్ నేడు పెరిగిన ప్రయాణీకులకు సరిపోవటం లేదు. కేవలం ఐదు ప్లాట్ ఫామ్‌లు బస్సులు నిలిపేందుకు సరిపోవటం లేదు. చేవెళ్ల ప్రాంతంలో సుమారు 20 వరకు ఇంజనీరింగ్ కళాశాలలు, రెండు ప్రైవేట్ జూనియర్, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఉన్నాయి. పీఎస్, యుపీఎస్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 72 ఉండగా ప్రైవేట్ పాఠశాలలు 15 వరకు ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే విద్యార్థుల సంఖ్య వేలల్లో ఉంటుంది. సాయంత్రం వేళలో బస్టేషన్ విద్యార్థులతో కిటకిట లాడుతుంది. వీరికి సరిపడా బస్సులు ఉండవు. ఉదయం, సాయంత్రంలో టాప్‌టూ బాటమ్ వరకు విద్యార్థులు ప్రమాదపు అంచునా నిలబడి ప్రయాణం చేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తోపుకుని బస్సులోకి వెళ్లటంతో చిన్నపిల్లల పరిస్థితి దారుణంగా మారింది. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఆర్టీసీ బస్సులో వెళ్లాలంటే గగణంగా మారింది. మండలంలోని ఎనికెపల్లి, దామరిగిద్ద, కందాడ, తదితర బస్టేజీల వద్ద బస్సుల కోసం తచుచూ విద్యార్థులు రాస్తారోకోలు, ధర్నాలు చేస్తున్నారు.



శంషాబాద్ బస్‌స్టేషన్ దుస్థితి ఇలా..



విద్యార్థుల ఫుట్‌బోర్డు ప్రయాణం

సబర్బన్‌బస్సు చేవెళ్ల వరకు వచ్చేనా ?

మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామం వరకు వస్తున్న సబర్‌బన్ బస్సు చేవెళ్ల వరకు నడిపించాలని ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు. సబర్‌బన్ బస్సును చేవెళ్ల వరకు పొడిగించేలా కృషి కృషిచేస్తామని చెప్పిన నేతలు నేడు విస్మరించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చేవెళ్ల వరకు సబర్‌బన్ బస్సును పొడించాలని కోరుతున్నారు. ప్రస్తుతం వస్తున్న మెట్రో ఎక్స్‌ప్రెస్‌కు ప్యాసింజర్ చార్జీలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శంకుస్థాపనకే పరిమితం

చేవెళ్ల బస్టేషన్‌ను ఆధునీకరించేందుకు ఏడాదిన్నర క్రితం మంత్రి మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేసినా ఇంత వరకు గంపెడు మట్టికూడా తీయలేదు. పనులు ప్రారంభించలేరు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బస్టేషన్‌ను ఆధునీకరించాలని కోరుతున్నారు.

విస్తరణకు నోచుకోని షాద్‌నగర్ బస్‌స్టేషన్

నాటి సీఎం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఐదు బస్సులతో డిపోను ఏర్పాటు చేశారు. అదే సమయంలో 4 ప్లాట్‌పామ్‌లతో బస్‌స్టేషన్ నిర్మాణం జరిగింది. నాటి నుంచి నేటి వరకు డిపో బస్సుల సంఖ్యతో పాటు ఇతర బస్సుల డిపోల రాకపోకలు పెరిగాయి. కానీ.. బస్టేషన్ విస్తరణ జరగలేదు. బస్‌స్టేషన్ విస్తరణకు సంబంధించి రాష్ట్ర మంత్రులు, ఆర్టీసి ఉన్నతాధికారులు ఇచ్చిన హామిలు కార్యరూపం దాల్చలేవు.

శంషాబాద్‌లో బస్‌డిపో ఏర్పాటయ్యేనా?

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శంషాబాద్ పట్టణంలో నేటికి బస్‌డిపో లేక పోవటం శోచనీయం. ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న బస్టేషన్ కూడా ఆధునీకరణకు నోచుకోవటం లేదు. 30 ఏళ్లుగా బస్‌డిపో నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. జిల్లాలోని మాడ్గుల, తలకొండ పల్లి, కడ్తాల కనీసం బస్టాండ్లకు కూడా నోచుకోవటం లేదు. ప్రయాణికులు ఎండలో.. ఎండుతు, వర్షాకాలం వానలో తడుస్తు రోడ్డుపైనే నిలబడుతున్నారు.

హామీలను నిలబెట్టుకోవాలి..



చేవెళ్ల బస్ డిపో ఏర్పాటుతో పాటు చేవెళ్ల బస్టేషన్‌ను ఆధునికరిస్తామని మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలి. బస్‌డిపో లేక పోవటంతో పలు ఇబ్బందులు నెలకొంటున్నాయి.

- గుడుపల్లి రవికాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు

శంషాబాద్‌లో బస్ డిపోను ఏర్పాటు చేయాలి

శంషాబాద్‌లో వెంటనే బస్ డిపోను ఏర్పాటు చేయాలి. ఆర్టీసి యాజమాన్యం పట్టించుకోవాలి.మంత్రి మహేందర్‌రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి. డిపో నిర్మాణం కోసం 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. శంషాబాద్‌లో ఎయిర్‌పోర్టు ఉన్నా.. నేటికి బస్‌డిపో లేక పోవటం శోచనీయం. బస్‌స్టేషన్‌ను ఆధునీకరించాలి.

- శ్రీధర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు



బోటింగ్ చేస్తున్న ఎంపీ

కోట్‌పల్లి ప్రాజెక్ట్‌లో తెర పడవను ప్రారంభించిన ఎంపీ

ధారూరు : ధారూరు మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్ట్ వద్ద ఆదివారం సాయంత్రం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెర పడవ (హెయిర్‌బోటు) ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. కాయకింగ్ బోటింగ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌వద్ద నిర్వహిస్తున్న బోటింగ్‌లో భాగంగా ఒక తెరపడవను ఎంపీ ప్రాజెక్ట్‌లోకి లాంఛనంగా వదిలారు. అనంతరం అదే తెరపడవలో కూర్చోని ప్రాజెక్ట్ నీటిలో కొంత సేపు ఆయన విహరించారు.ఈ బోటు విజయవంతంగా కొనసాగిస్తే మరో పది తెర బోట్లను ప్రాజెక్ట్ నీటిలో తిప్పుతామని ఆయన తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్లాస్టిక్ బోట్లకు భిన్నంగా ప్రాజెక్ట్‌కు వచ్చే పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ తెర బోటును తీసుకువచ్చామన్నారు. ఎంపీ వెంట జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జి రాములు, టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లనందు ఉన్నారు.

ఉమ్మడి జిల్లా సమన్వయ సమితీల ఇన్‌చార్జిగా మంత్రి మహేందర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల రైతు సమన్వయ సమితీల ఏర్పాటుకు రవాణా శాఖ మంత్రి డాక్టర్ పి. మహేందర్‌రెడ్డి ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ జిల్లా, మండల, గ్రామ, స్థాయిలో రైతు సమన్వయ సమితీల ఏర్పాటుకు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు మూడు జిల్లాల్లో నోడల్ అధికారులుగా కలెక్టర్లు ఉండగా ఆయా జిల్లాల నుంచి రాష్ట్ర స్థాయి సమన్వయ సమితికి ఎంపికతో పాటు, ప్రతి జిల్లాలో 24 మంది, ప్రతి మండలంలో 24 మంది, ప్రతీ గ్రామంలో 15 మందితో కూడిన రైతు సమన్వయ సమితీ ఏర్పాటు చేస్తున్నారు. భూ సర్వే కోసం రైతు సమన్వయ సమితి కృషి చేయనున్నాయి. అలాగే పంటల సాగుకు, భూసార పరీక్షలతో పాటు రానున్న రోజుల్లో రైతులకు అందే పథకాలను సమితి సకాలంలో సరైన విధంగా అందేలా చర్యలు తీసుకుంటుంది.

ఒకే ఊరు.. రెండు పేర్లు

- వాడుకలో రెండు పేర్లు
- ప్రభుత్వ భవనాలకూ వేర్వేరు నామాలు



అప్పాయిపల్లి పేరుతో ఉన్న పాఠశాల

ఎరన్‌పల్లి పేరుతో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం



కొడంగల్‌రూరల్: సాధారణంగా ఏ గ్రామానికైనా ఒకే పేరు ఉంటుంది. కానీ ఆ గ్రామానికి మరో పేరు ఉంది. రెండు పేర్లతో వాడుకలో ఉపయోగించడం గమనార్హం. ప్రస్తుతం గ్రామంలో శుభకార్యాలు, పెళ్లి పత్రికలు, ఇతర పనులకు ఈ రెండు పేర్లను వారికి ఇష్టమొచ్చిన విధంగా పెట్టుకుంటుండం విశేషం. ఇది ఎక్కడ ఉందని అనుకుంటున్నారా... కొడంగల్ మండలంలోని ఎరన్‌పల్లి గ్రామ పంచాయతీ. దీన్ని అప్పాయిపల్లి పేరుతో పిల్చుకుంటున్నారు.

కొత్త వారికి ఆసక్తి...



గ్రామానికి రెండు పేర్లు ఉండడంతో ఈ గ్రామానికి బంధువులు, కొత్తగా ఎవరైన వస్తున్నప్పుడు అడ్రస్ కోసం అప్పాయిపల్లి అని అడిగితే ఎరన్‌పల్లి గ్రామమా... అని అడిగితే విన్న వారికి ఆసక్తిగా ఉంటుంది.

- వెంకటయ్య, గ్రామస్థుడు